ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను
విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక


ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 17 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 26 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పోలింగ్ సమయం పెంచాలి



# గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు!



**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ**
**సెప్టెంబరు 17లోగా ఏర్పాటు చేస్తాం**
**ఇప్పటికే పాలసీ ముసాయిదా సిద్ధం**
**ఏజెంట్ల మోసాలు అరికట్టేందుకు చర్యలు**
**గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి**
**కాంగ్రెస్ పార్టీలో చేరికల జాతర**
**హస్తం గూటికి వేణుగోపాలాచారి**
**రాజేశ్వర్‌రావు, రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ సత్తయ్య..**

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్):**
తెలంగాణ నుంచి గల్ఫ్, ఇతర దేశాలకు వలస వెళ్లే కార్మికుల రక్షణ, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆయా కార్మికుల కోసం ప్రత్యేకంగా ఓ బోర్డు ఏర్పాటుకు అధ్యయనం జరుగుతోందని వెల్లడించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 17లోగా ఓ ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తామని తెలిపారు. అలాగే, గల్ఫ్ వెళ్లే కార్మికులు ఏజెంట్ల చేతిలో మోసపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గల్ఫ్ కార్మికుల్లో ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే అధికంగా ఉన్నారని అన్నారు. వీళ్లలో కొందరు ఏజెంట్ల బారిన పడి, మరికొందరు యజమానుల చేతిలో ఇరుక్కొని ఇబ్బందులు పడుతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలతో పాటు ఇతర దేశాలకు వెళ్లే కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటుకు అధ్యయనం జరుగుతుందని చెప్పారు. అలాగే, గల్ఫ్ కార్మికులకు సాయం చేసేందుకు ప్రజాభవన్‌లో ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో ఈ వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు. అలాగే, ఓ టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 17 లోగా ఒక వ్యవస్థను అందుబాటులోకి తెచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఇందుకోసం ఫిలిప్పీన్స్ దేశం, కేరళ రాష్ట్రంలో



# ఈ సర్కారు ఏడాదైనా ఉంటదా!

**గుడ్డి లక్ష్మి వచ్చినట్టు లిల్లీపుట్‌గాళ్లు అధికారంలోకి వచ్చారు**
**కాంగ్రెస్‌ను 60 ఏండ్లు చూసినం.. నమ్మితే మోసపోతం**
**తెలంగాణకు బీఆర్ఎస్ అవసరం ఇప్పుడే ఎక్కువున్నది**
**మన ఆశలు తీరాలంటే బీఆర్ఎస్ ఢిల్లీలో ఉండాల్సిందే**
**ఆగమాగమైతే అడివడివైతం.. మనసుపెట్టి ఓటేయండి**
**ఉద్యోగ ఉపాధ్యాయులు నిలకడగా ఆలోచించి చెక్ పెట్టాలె**
**సీఎం రేవంత్ ఇక్కడొక మాట.. ఢిల్లీలో బీజేపీ పాట**
**బీజేపీ తెలంగాణకేం చేసింది? అక్కరకు రాని చుట్టమది**
**ఓటు ఆ పార్టీకేసినా.. మంజీరా నదిలో వేసినా ఒక్కటే**
**అంబేద్కర్‌కు దండెయ్యరా? అహంకారమా? కావరమా?**
**మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం తెస్తా.. ప్రజలను కాపాడుతా**
**రైతుల్ని రక్షిస్తా.. దళిత బిడ్డలకు దళితబంధు ఇచ్చి తీరుతా**
**మెదక్, జహీరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్**
**దద్దరిల్లిన సభాస్థలి.. లక్షకుపైగా జనం హాజరు**
**పంట బోనస్ ఇవ్వాల్సిందే.. దానికి కోడ్ అడ్డు లేదు**
**బోనస్ కోసం ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీద్దాం**
**ఎన్నికల్లో బాండ్లు ఇచ్చారుగా.. ఇప్పుడు చిట్టీలివ్వండి**
**డిసెంబరు 9 ఏమైంది? మళ్లీ ఆగస్టు 15 అంటరా?**
**అసలు కాంగ్రెస్ రుణమాఫీ చేస్తదా? నమ్మగలమా?**

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్):**

కాంగ్రెస్ గెలిచిందని మాకేమీ ఓర్వలేని తనం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఐదేండ్లు అధికారంలో ఉండాలె. పనిచేయాలె. ఐదేండ్లుంటేనే నల్లదేందో, తెల్లదేందో తెలుస్తది.
కానీ..కాంగ్రెస్ సభల్లో ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు చూస్తుంటే, వణికిపోతున్నడని తెలిసిపోతున్నది. కాంగ్రెస్‌కు రెండు సీట్లు కూడా రావని సర్వేలు చెప్తున్నాయి. అన్ని జిల్లాల్లో రైతాంగం తిరగబడుతున్నది.
ముఖ్యమంత్రే బీజేపీలోకి జంప్ కొడ్తడేమో..
ముఖ్యమంత్రి భయం, కంపం చూస్తుంటే%ౌ% ఈ ప్రభుత్వం ఏడాది కూడా ఉండేటట్టు లేదనిపిస్తున్నది. ఎవరు ఎప్పుడు పోయి బీజేపీలో కలుస్తరో తెల్వదు. స్వయంగా ముఖ్యమంత్రే బీజేపీలోకి



# కల్యాణ వైభోగమే!

**నేడు భద్రాద్రిలో శ్రీ సీతారాముల కల్యాణం**
**మిథిలా స్టేడియంలో అన్ని ఏర్పాట్లు పూర్తి**
**ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎస్ శాంతికుమారి**
**వేడుక ప్రత్యక్ష ప్రసారానికి ఈసీ అనుమతి**
**రేపు శ్రీరామ మహాపట్టాభిషేకం**



## సివిల్స్‌లో మెరిసిన
# పాలమూరు బిడ్డ

-అనన్య రెడ్డికి ఆలిండియా మూడో ర్యాంకు
-తొలి ప్రయత్నంలోనే విజయం
-కోచింగ్ తీసుకోకుండానే సత్తా
-మనోళ్లు 50 మందికి ర్యాంకులు
-యూపీకి చెందిన ఆదిత్య టాపర్
-1,016 మంది అభ్యర్థుల ఎంపిక
-హనిత పట్టుదల ఆదర్శప్రాయం
-యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల వెల్లడి



# 29 మంది నక్సల్స్ మృతి

**నక్సల్స్ చరిత్రలోనే భారీ ప్రాణనష్టం!**
**మృతుల్లో డీవీసీఎం నేత శంకర్‌రావు.. ఆయన భార్య సుమన కూడా!**
**శంకర్‌రావుపై రూ.10 లక్షల రివార్డు.. ఆయన స్వస్థలం భూపాలపల్లి జిల్లా**
**మావోయిస్టులు వినోద్ బాడ్డే, లలిత, మాధవి, రాజు మృతదేహాల గుర్తింపు**
**వీరిపైనా 10 లక్షల రివార్డులు.. నక్సల్స్ కాల్పుల్లో ఇద్దరు పోలీసులకు గాయాలు**
**హెలికాప్టర్‌లో రాయ్‌పూర్ ఆస్పత్రికి.. ఆపరేషన్‌కు తెలుగు అధికారి నేతృత్వం**
**ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ తుపాకులు సీజ్.. ఎన్నికల్లో విధ్వంసానికి కుట్రలు**
**సకాలంలో సమాచారం, కూంబింగ్.. మృతదేహాలను ఇంకా తరలించాల్సి ఉంది**
**భారీ ఎన్‌కౌంటర్ వివరాలు వెల్లడించిన కాంకేర్ సీనియర్ ఎస్పీ కల్యాణ్**
**నెల వ్యవధిలో 54 మంది నక్సల్స్.. గడిచిన మూడున్నర నెలల్లో 79 మంది మృతి**



చర్ల, ఏప్రిల్ 16: దండకారణ్యం మరోమారు నెత్తురోడింది. ఒకప్పుడు గూగుల్ మూడోకంటికి కూడా అందని విధంగా.. నక్సల్స్‌కు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌లో మంగళవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగకు చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకర్‌రావు ఉన్నారు. ఆయన భార్య, ఆదిలాబాద్ జిల్లా హత్నూర్‌కు చెందిన దాసర్వర్ సుమన అలియాస్ రజిత కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందర్‌కుమార్, కాంకేర్ సీనియర్ ఎస్పీ ఐ.కళ్యాణ్ ఎలిసెల కథనం ప్రకారం.. ఈ నెల 19న మొదటి దశ లోక్‌సభ పోలింగ్‌లో భాగంగా బస్తర్ రీజియన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. రెండో దశ ఎన్నికల్లో భాగంగా కాంకేర్‌లో ఈ నెల 26న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రాంతాల్లో ఎన్నికలను బహిష్కరించాలని కొన్ని రోజులుగా మావోయిస్టులు కరపత్రాలు, లేఖలను విడుదల చేస్తున్నారు. సోమవారం దండకారణ్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. ఎన్నికల రోజు కుట్రలు పన్నారనే సమాచారంతో చోటాబేటియా ఠాణా పరిధిలోని బినాగూడ, చోటాబేటియా అడవుల్లో సోమవారం నుంచి బీఎస్ఎఫ్, డీఆర్జీ బలగాలతో కూంబింగ్ ప్రారంభించినట్లు ఈ ఆపరేషన్‌ను ముందుండి

# గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు!

అమలులో ఉన్న ప్రవాసీ సంక్షేమ విధానాలను అధ్యయనం చేసి ఒక ముసాయిదాను రూపొందించామని చెప్పారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ల పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత గల్ఫ్ కార్మిక సంఘాలను ఆహ్వానించి.. పాలసీ డాక్యుమెంట్‌పై అభిప్రాయ సేకరణ చేపట్టి ముందడుగు వేస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికులకు న్యాయ సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు కూడా తీసుకుంటున్నామని వివరించారు. ముఖ్యంగా ఏజెంట్ల చేతిలో జరిగే మోసాల అడ్డుకట్టపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతి ఏజెంటూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద తమ పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, గల్ఫ్ వెళ్లే కార్మికులకు వివిధ అంశాలపై ఓ వారం రోజులు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రైతు బీమా మాదిరిగా గల్ఫ్ కార్మికులకు కూడా బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల తరపున పార్లమెంటులో గొంతు వినిపించేందుకు నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికార సమితి హర్షం

గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవపై బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో 'బొగ్గుబాయి–ముంబాయి–దుబాయి" అంటూ గల్ఫ్ వాసులకు తియ్యటి మాటలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల కాలంలో గల్ఫ్ వలస కార్మికులను పట్టించుకోలేదని పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికులు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నేతలుగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. గల్ఫ్ బాధితులను కాపాడేందుకు దుబాయ్ కాన్సులేట్ సౌజన్యంతో రెస్క్యూ టీం ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. అలాగే, బాధిత కుటుంబాల కోసం టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటుచేయాలని కోరారు.

కవిత బెయిల్ పిటిషన్

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టై తిహాడ్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈడీ అరెస్టు చేసిన కేసులో తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని కవిత కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం

కవిత బెయిల్ పిటిషన్

విచారణ 22కు వాయిదా

8 ఈడీ, సీబీఐ కేసుల్లో విచారణ ఒకేరోజు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టై తిహాడ్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈడీ అరెస్టు చేసిన కేసులో తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని కవిత కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై మంగళవారం ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో విచారణ జరగాల్సి ఉంది. అయితే.. ప్రత్యేక జడ్జి కావేరి బవేజా సెలవులో ఉండడంతో పిటిషన్‌పై విచారణను ఈనెల 22వ తేదీకి వాయిదా వేశారు.

రెండు బెయిల్ పిటిషన్లపై ఒకేరోజు విచారణ

సీబీఐ అరెస్టుకు సంబంధించి తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ రౌజ్ అవెన్యూ కోర్టులో సోమవారమే కవిత బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అనారోగ్య కారణాల నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ 664 పేజీలతో పిటిషన్ వేశారు. దీనిపై ఈనెల 20లోపు కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తర్వాత 22న విచారణ చేపడతామని స్పష్టం చేసింది. ఇక, ఈడీ కేసులో బెయిల్ పిటిషన్‌పై విచారణను సైతం 22వ తేదీకే వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో ఈడీ, సీబీఐ రెండు కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్లపై సోమవారమే విచారణ జరగనుంది. తిహాడ్ జైల్లో ఉన్న కవిత జ్యుడిషియల్ కస్టడీ ఈనెల 23తో ముగియనుంది.

# ఈ సర్కారు ఏడాదైనా ఉంటదా!

జంప్ కొడతడేమో తెల్వదు! సీఎం ఈడ ఒక మాట, ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతున్నడు. ఆయన ఢిల్లీకి పోయి బీజేపీకి ఓటు వేయాలని టీవీలో చెప్తున్నడు. ఎవరు ఎవరికి బీ–టీమో ప్రజలు ఆలోచించాలె.

అందుకే వాళ్లు లిల్లీపుట్‌గాళ్లు

మా ప్రభుత్వం పెట్టిన 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం దగ్గరికి పోవడం ఇష్టం లేనప్పుడు ఆ సచివాలయంలో ఎందుకు కూర్చుంటున్నరు? అది కూడా అంబేద్కర్ పేరుమీదనే ఉన్నది కదా. యాదగిరిగుట్ట కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే కట్టింది. మరి అక్కడికి పోయి ఎందుకు మొక్కుతున్నరు. ఎమ్మెల్యేలు ఉన్న క్వార్టర్లు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే కట్టింది. గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందులో ఎందుకు ఉంటున్నరు? అన్నీ తీసేస్తరా? మిషన్ కాకతీయ చెరువులు బంద్ చేస్తరా? ఏమేం బంద్ చేస్తరు? ఇందుకే వాళ్లను లిల్లీపుట్ గాళ్లు అని అంటున్న.

టీచర్లు, ఉద్యోగులు ఆలోచించాలె

నాలుగు నెలలుగా ఏమవుతున్నదో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించాలె. బీఆర్ఎస్ ప్రభుత్వం మీకు ఎంత గౌరవమిచ్చిందో గుర్తు చేసుకోవాలె. ఎంత జీతం ఇచ్చినం. ఎంత పెద్ద పీఆర్సీలు ఇచ్చినం. తెలంగాణ స్పెషల్ ఇంక్రిమెంట్ ఎట్లా ఇచ్చినం. ఇవన్నీ మర్చిపోయి ఆగమాగం, అడివడివి అయితమంటే మీరే నష్టపోతరు తప్ప బీఆర్ఎస్ పార్టీ కాదు. మీకు తెలివితేటలు, బుద్ధి, గౌరవం ఉన్నది కాబట్టి ఆలోచన చేసి చెక్ బ్యాలెన్స్ చేయాలని ఉపాధ్యాయులను కోరుతున్న. ఎన్నికలు వస్తే ఆగమాగం కావొద్దు. మేధావులుగా ఆలోచించాలె. గవర్నమెంట్‌కు ముక్కుతాడు వేయాలని అప్పీల్ చేస్తున్న.

రెండు రోజుల కిందట నారాయణపేట సభలో ముఖ్యమంత్రి భయం, ఆయన వణుకు చూస్తే ఈ గవర్నమెంటు ఏడాది కూడా ఉండేటట్టు లేదని అనిపిస్తున్నదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. ఎవడు ఎప్పుడు పోయి బీజేపీలో కలుస్తడో, ముఖ్యమంత్రే జంపుగొడతడో, ఏమైతదో తెలియదని, ముఖ్యమంత్రి ఈడొక మాట మాట్లాడితే, ఢిల్లీకి పోయి బీజేపీకి ఓటెయ్యమని టీవీలో చెప్తడని ఎద్దేవా చేశారు. సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం సుల్తాన్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. లక్షమందికిపైగా హాజరైన ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ చేసిన ప్రసంగం ఆయన మాటల్లోనే..

'ఎన్నికల సమయంలో కాంగ్రెసోళ్లు ఎన్ని మాటలు చెప్పినరు. కేసీఆర్ రూ.లక్ష రుణమాఫీ చేసిండు. ఇగ ఉరుకుండ్రి.. ఉరికి.. ఉరికి రూ.రెండు లక్షలు అప్పు తెచ్చుకోండ్రి. డిసెంబర్ 9నాడు మాఫీ చేస్తం అని చెప్పినరు. ఎదిగిన ఆడిపిల్లలకు నెలకు రూ.2,500 ఇస్తమన్నరు. ఇట్లా ఎన్నో చెప్పినరు. ఒక్క మాటనన్నా ఖాయమున్నదా?. మరి ఈ రాష్ట్రం ఇట్లే పోవాల్నా? మేము 14 ఏండ్లు కొట్లాడి, చావునోట్లో తలకాయ పెట్టి, చచ్చేదాకా తెగబడి, రాష్ట్రం సాధించి, పదేండ్లు అన్ని రకాలుగా ప్రజలను కడుపులో పెట్టుకొని సాదుకున్నం. రైతు సోదరులను కండ్లల్ల పెట్టుకొని కాపాడుకున్నం. వ్యవసాయం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచాలని, రైతాంగాన్ని నిలబెట్టాలని, అనేక పథకాలు పెట్టినం. ఆనాడు ఎటుచూసినా పంటకోతలు ఉండేవి. నేడు ఎటుచూసినా కరెంటు కోతలు, క్రాప్‌హాలిడేలు. ఓట్లను ఆగమాగం వెయ్యొద్దు. ఎవడో ఏదో చెబుతడు. ఇదివరకే మనం దెబ్బతిన్నం. మొన్న ఎన్నికల్లో దెబ్బలు తిన్నం. కిందిమీదికి అయిపోయినం. ఎంత ధీమాగా ఉండిరి రైతులు. ఎంత మంచిగా ఉండిరి. ఎంత బ్రహ్మాండంగా ఉండె. ఎంతమంచిగా రైతుబంధు మీ బ్యాంకులో పడుతుండె. కరెంటుఎంత మంచిగా వచ్చేది. చెర్లు, కుంటలు ఎంతమంచిగా నిండి ఉండె. ఎంత మంచిగా నీళ్లు వస్తుండె. మీ వద్ద డబ్బులు ఎలా ఇచ్చేది. ఇవన్నీ ఎటుపాయె.

పంట బోనస్ పేరుమీద మీరు తప్పించుకోలేరు. దానికి ఎన్నికల కమిషన్ అడ్డు రాదు. మేము కూడా మీకు మీ మీద ఫిర్యాదు చేయం. ఏ రైతుకు మీరు ఎంత బాకీ ఉన్నరో అంత బోనస్‌ను చిట్టీలు రాసి ఇవ్వండి. ఎలక్షన్‌లో మీరు బాండ్లు రాసి పెట్టారు కదా, అలాగే రైతులకు బాండ్లు రాసి ఇవ్వండి. అట్లా కాకుంటే ఎలక్షన్ తర్వాత ఇవ్వండి. కానీ, బోనస్ ఎగబెడతమంటే మాత్రం ఇబ్బంది ఎదురైతది.

–కేసీఆర్

బోనస్ బోగస్ కానివ్వొద్దు

కొద్దిమందికి రైతుబంధే ఇయ్యలేదు. పంటలు చేతికొచ్చినా వాటిని కొనే దిక్కులేదు. కనీసం మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తమన్నరు. బోనస్.. బోగస్సేనా?. ఇవాళ తప్పుడు వానలు పడే అవకాశాలు ఉన్నాయి. అక్కడక్కడ వడ్లు తడిసిపోతున్నాయ్. కాంటాలు పెడుత లేరు. వడ్లు కొంటలేరు. దానిమీద ప్రభుత్వానికి నియంత్రణ లేదు. మేము కడుపులో పెట్టుకొని కాపాడిన రైతులు ఇవాళ ఆగమాగం అవుతున్నరు. రైతుబంధు రాకపోతే అప్పుల పాలైండ్రు. లక్షల మోటార్లు కాలినయ్. ట్రాన్స్‌ఫార్మర్లు కాలినయ్. మూడెకరాలకు ఒక ఎకరమే పండింది. ఆ ఎకరం పంట కొనే దిక్కులేదు. డబ్బులు ఇస్తడో లేదో తెలియదు. మద్దతు ధర, బోనస్ వస్తలేదు. బోనస్ బోగస్ కానివ్వొద్దు. అందరం కలిసి కొట్లాడదాం. ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నా.

ముఖ్యమంత్రి చెప్పిండు డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తమని. యాడబోయింది డిసెంబర్ 9 తారీఖు. 'కూసుంటే లేవ శాతగాదుగానీ, తాడిచెట్టంత ఎగురతా అన్నడట' ఒకడు. డిసెంబర్ 9 పోయింది. అన్నీ పోయినయ్. మళ్లీ ఆగస్టు 15న చేస్తమని అంటున్నరు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వచ్చే ఏడాది చేస్తమని అంటుండు. అసలు వీళ్లు చేస్తరా? వీళ్లను నమ్మొచ్చునా? వీళ్లను వంగదీసి, మెడలు వంచి, రెండు లక్షల రుణమాఫీ చేసే బాధ్యత బీఆర్ఎస్ పార్టీ, మేము తీసుకుంటాం. బోనస్ వసూలు చేయాలన్నా, ఈ ప్రభుత్వం మెడలు వంచాలన్నా.. మేం కొట్టి వంచలేం. మీ ఓటు ద్వారానే వంచాలె. మొన్న ఎన్నికలల్ల వాళ్లు ఇచ్చిన ఆగమాగం హామీలు నెరవేర్చాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో సురుకు పెట్టి సూపెడితేనే సాధ్యమైతది. అందరం కలిసి యుద్ధం చేద్దాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. బీర్ఎస్‌కు బలాన్ని ఇవ్వండి. రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తది.

–కేసీఆర్

పోస్టుకార్డుతో ఉద్యమించాలె

హరీశ్ నాయకత్వంతో సిద్దిపేటోళ్లు మంచి దారి చూపించిర్రు. పోస్టుకార్డు ఉద్యమం చేస్తున్నారు. రూ.రెండు లక్షల రుణమాఫీని వెంటనే చేయాలని, ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలని, పంటల బోనస్ ఇవ్వాలని, వడ్లు వెంటనే కొనుగోలు చేయాలని పోస్టుకార్డు ఉద్యమం ప్రారంభించిర్రు. సిద్దిపేటను ఆదర్శంగా తీసుకొని రేపటి నుంచే రైతాంగం పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాలని యావత్ తెలంగాణ రైతాంగానికి సుల్తాన్‌పూర్ వేదిక నుంచి నేను పిలుపునిస్తున్నా. రైతుబంధు అడిగితే ఒక మంత్రేమో చెప్పుతో కొట్టండ్రి అంటడు. ఇంత అన్యాయం మీ కండ్లముందే జరగాల్నా.. దయచేసి ఆలోచన చేయాలి. ఓట్లేసుడంటే ఏదో ఆగమాగం కాదు. ఆలోచించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలె.

రోడ్ల మీద బిందెలతో ఆడబిడ్డలు

మిషన్ భగీరథతో ఆరు సంవత్సరాలు ఏ ఇంట్ల చూసినా నీళ్లు దుంకినయ్. మనం బ్రహ్మాండంగా పండగ చేసుకున్నాం. రోడ్ల మీద ఏ ఆడబిడ్డా కనపించలేదు. బిందెలు కనవడ్లేదు. నీళ్ల ట్యాంకర్లు కనబడలేదు. మళ్లీ నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నయ్? నాడు నేను లంబాడతండాకుపోతే మా ఇంటికే నీళ్లు వస్తున్నయని చిమ్నీబాయి చెప్పింది. మళ్లీ నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నయ్?

అంటే చేతగాని ప్రభుత్వం ఉంది. అసమర్థులు ఉన్నారు. ఉన్న వసతులు కూడా వాడుకోని రావడం లేదు. 9 ఏండ్లు నడిచిన కరెంటు ఇవ్వత్తలేదు. ఆరేండ్లు నడిచిన నల్లానీళ్లు ఇవ్వొత్తలేదు. రైతులను కాపాడే పరిస్థితి లేదు. రైతు బంధు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ విధంగా మళ్లీ మొదటకు తీసుకొస్తున్నారు.

బీఆర్ఎస్‌కు ఉల్టా ఓట్లు గుద్దితేనే

ఎన్నికలప్పుడు ఎన్ని మాటలు మాట్లాడిండ్రు. కల్యాణలక్ష్మి లక్ష రూపాయలే కాదు, తులం బంగారం కూడా ఇస్తమన్నారు. ఎవ్వరికైనా వచ్చినయా? ఏ ఇంటికైనా ఇచ్చారా? ఇన్ని వాగ్దానాలు చేసి, ఇన్ని మాటలు చెప్పి, మీ ఓట్లు తీసుకొని, అధికారంలోకి వచ్చి అన్నీ ఎగబెట్టి మళ్లా ఓట్లు అడుగుతున్నారు. ఎట్ల వేస్తరు ఓట్లు? ఒకవేళ వేస్తే మేము ఎన్ని చెప్పినా, మళ్లా మాకే గుద్దిర్రని అన్నీ ఎగబెడతారు. ఇవ్వాళ ఉల్టా గుద్ది బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రభుత్వం మెడలు వంచుతది. మీకు న్యాయం జరుగుతుంది.

ఇవన్నీ ఏమైనవని ముఖ్యమంత్రిని అడిగితే.. 'నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటం, నీ పేగులు తీసి మెడలో వేసుకుంటం, నిన్ను పండవెట్టి తొక్కుతం, నీ ముడ్డిమీద చెడ్డీలు గుంజుతం' అని అంటుండు. నేను పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్కసారైనా ఇసొంటి మాట విన్నారా? ఇంత అగౌరవంగా మాట్లాడినమా?

–కేసీఆర్

బీజేపీ అక్కరకు రాని చుట్టం

బీజేపీ ఏమన్న పనిచేసిందా మన రాష్ట్రానికి. పెద్దలు నేర్పిన్రు. 'అక్కరకు రానిచుట్టము.. మ్రొక్కిన వరమీయని వేల్పు .. మోహరమున దానెక్కిన బారని గుర్రము.. గ్రక్కున విడవంగవలయు గదరా సుమతి'అని. బీజేపీ ఒక అక్కరకు రాని చుట్టము. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇయ్యలె. ఒక నవోదయ ఇయ్యలె. ఒక జాతీయ ప్రాజెక్టు ఇయ్యలె. బీజేపీ గురించి హరీశ్‌రావు చెప్పినవన్నీ వందశాతం కరెక్టు. బీజేపీకి ఓటేసినా, మంజీరనదిలో పడేసినా అంతే. యువత గాడ్పుకు కొట్టుకుపోకుండా, పిచ్చిపిచ్చిగా, గుడ్డిగ కాకుండా ఆలోచించి ఓటెయ్యాలె. ఇయ్యాల తెలంగాణకు న్యాయం జరగాలంటే, తెలంగాణ హక్కులు కాపాడాలంటే, తెలంగాణ ప్రాజక్టులు పూర్తికావాలంటే, రైతాంగానికి మళ్లా మేలు జరగాలంటే ఈ ఆగమాగం పార్టీలు కాదు, తెలంగాణ హక్కుల కోసం పేగులు తెగేదాక కొట్లాడే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ పార్టీ. గులాబీ జెండా. ఆ జెండా ఉన్న కారు గుర్తునే ఆదరించాలె. తెలంగాణ తెస్తా అని ఆనాడు మీ బిడ్డగానేను చెప్పిన. ఇప్పుడు మళ్లా చెప్తున్నా. మీ ఆశీర్వచనంతోని మళ్లా ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ గవర్నమెంటు తెస్తా. రైతాంగాన్ని, అన్ని వర్గాల ప్రజలని కాపాడుతా. దళితబిడ్డలకు మళ్ల దళితబంధు ఇచ్చి తీరతా' అని కేసీఆర్ స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి. మన కండ్లముందే మనల్ని మోసం చేస్తుంటే, మళ్ల వాళ్లకే సద్దిగడితే, మళ్ల వాళ్లకే ఓట్లేస్తే, ఎటుగాకుండ ఆగమైతం. సంగమేశ్వర, బసవేశ్వర కావాలన్నా, కాళేశ్వరం పనులు పూర్తికావాలన్నా, కడుపునిండా మళ్లా నీళ్లు రావాలన్నా, కరెంటు మంచిగ రావాలన్నా ఈ ప్రభుత్వం మెడలు వంచాలె. కాంగ్రెస్‌ను గతంలో కూడా మీరు 60 ఏండ్లు చూసినరు. ఇంకా ముందటికి మోసపోతె దెబ్బతింటం.

–కేసీఆర్

ఎలపట, దాపట కొల్యాగల్లెక్క ఉన్నరు

మెదక్‌లో వెంకట్రామిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్‌కుమార్‌ను నిలబెట్టినం. ఇద్దరు ఎలపట, దాపట కోల్యాగల్లెక్క ఉన్నరు. ఇద్దరు చదువుకున్నోళ్లు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కుపిండి, మీ హక్కులను సాధించాలంటే వాళ్లను బ్రహ్మాండంగా గెలిపియ్యాలె. వెంకట్రామిరెడ్డి ఒక ఐఏఎస్ అధికారి, ఈ జిల్లాకు సేవజేసినవాడు, ఆయనకు డబ్బులు అవసరంలేదు. సేవచేద్దాం అని వచ్చాడు. అనిల్‌కుమార్ 2000 సంవత్సరం నుంచి తెలంగాణ ఉద్యమంలో ఉండి పోరాటం చేసిన బిడ్డ. బలహీనవర్గాలకు చెందిన బిడ్డ. మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డిని, జహీరాబాద్ నుంచి అనిల్‌కుమార్‌ను గెలిపించమని కోరుతున్నా. ఆగమాగమైతే అడివడివైపోతం.

# పోలింగ్ సమయం పెంచాలి

హైదరాబాద్, : రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సమయం పెంచాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కోరుతున్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అదనపు ఏర్పాట్లు చేసేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత అభ్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నది. ఇప్పటికే ఎండలో ప్రచారం తమకు సవాలుగా మారగా.. పోలింగ్ రోజున ఓటర్లను తరలించడం మరో సవాలుగా మారే అవకాశమున్నది. ఇప్పుడే పలు పట్టణాలు, నగరాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకుండటుండగా.. పోలింగ్ జరుగనున్న మే 13న ఎండ తీవ్రత మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో పోలింగ్ శాతం తగ్గుతుందేమోనని, అలా తగ్గితే ఎవరికి అనుకూలంగా మారుతుందోనని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రితంసారి 2019లో ఏప్రిల్ 11న లోక్‌సభ ఎన్నికలు జరుగగా, అంతకు నాలుగు నెలల ముందు జరిగిన అసెంబ్లీ పోలింగ్ కంటే తొమ్మిది శాతం తక్కువగా నమోదైంది.

ఈ సారి మరో నెల రోజులు ఆలస్యంగా పోలింగ్ జరుగనుండగా.. ఆ సమయానికి ఎండల తీవ్రత పెరిగే అవకాశ ఉన్నదని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పోలింగ్ సమయాన్ని మరో గంట పొడిగించాలని అభ్యర్థులు కోరుతున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే జారీచేసిన మూడు విడత ఎన్నికల నోటిఫికేషన్‌లలో ఈశాన్య రాష్ట్రాలు మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటుందని తెలిపింది. అయితే తెలంగాణలో మాత్రం సాయంత్రం 5 గంటల వరకే పోలింగ్ ఉంటుందని, దీనికి అనుగుణంగానే ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర అధికారులు చెప్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఒక విధంగా, తెలంగాణలో మరో విధంగా ఉండటాన్ని ఆయా పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలలాగా తెలంగాణలో కూడా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని కోరుతున్నాయి. పోలింగ్ సమయాన్ని పెంచడం వల్ల మాత్రమే ఓటింగ్ శాతాన్ని పెంచగలమని సూచిస్తున్నాయి. ఇప్పటికే శీతాకాలంలో జరిగిన మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో నగరాల్లో పోలింగ్ శాతం అత్యల్పంగా నమోదైందని, ఎండల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూడా తగ్గే అవకాశమున్నదని హెచ్చరిస్తున్నాయి. వేసవి తీవ్రతను దృష్టిలో

# కల్యాణ వైభోగమే!

భద్రాచలం, హైదరాబాద్, ఏప్రిల్ 16: భద్రాచల క్షేత్రంలో మహా కమనీయ ఘట్టం.. రాములోరు, సీతమ్మ కల్యాణమే! ఆ శుభ ముహూర్తం వచ్చేసింది. బుధవారమే సీతారాముల కల్యాణం! శ్రీరామ నవమి సందర్భంగా ఈ మహాద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు భద్రాచలానికి చేరుకుంటున్నారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ ఉండటంతో కల్యాణ మహోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం వెళ్లడం లేదు. కల్యాణం సందర్భంగా స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎస్ శాంతికుమారి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. కల్యాణ వేడుక జరిగే మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభితమైన మండపాన్ని చక్కగా అలంకరించారు. ఎండలు, ఉక్కబోతతో భక్తులు ఇబ్బందులు పడకుండా స్టేడియంలో 50 టన్నుల ఏసీతో పాటు, వంద కూలర్లు, 270 ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు తిరుకల్యాణ మహోత్సవం ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో కల్యాణం నిర్వహిస్తారు. కల్యాణ వేడుకలో భాగంగా మంగళవారం రాత్రి ఎదుర్కోలు ఉత్సవం సంప్రదాయబద్ధంగా సాగింది. ప్రభుత్వం తరఫున స్వామి వారికి శాంతి కుమారి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దేవాదాయ శాఖ తరఫున ముఖ్యకార్యదర్శి శైలజరామయ్యర్ పట్టువస్త్రాలు అందజేశారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తుల కోసం 2.50 లక్షల లడ్డూలను దేవస్థానం అధికారులు సిద్ధం చేశారు. వీటిని 19 ప్రసాద విక్రయ కౌంటర్ల ద్వారా వీటిని విక్రయించనున్నారు. మిథిలా స్టేడియంలోనే గురువార ం శ్రీరామమహాపట్టాభిషేకం నిర్వహించనున్నారు. స్వామివారి కల్యాణం, పట్టాభిషేకాన్ని తిలకించేందుకు భద్రాద్రి తరలివచ్చే భక్తుల కోసం ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ శాంతికుమారి భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కల్యాణం సందర్భంగా కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ పర్యవేక్షణలో 1,800మందికి పైగా పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా శ్రీరామ నవమిని పురస్కరించుకొని భక్తులకు బుధవారం మూలవరుల దర్శనాన్ని ఉచితంగా కల్పించనున్నట్లు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ప్రకటించారు. కాగా రాములోరి కల్యాణ వేడుక ప్రత్యక్ష ప్రసారానికి ఎన్నికల కమిషన్ అనుమతించింది ఎన్నికల కోడ్ నేపథ్యంలో కల్యాణ వేడుక ప్రత్యక్ష ప్రసారానికి ఈసీ ఈనెల 4న నిరాకరించింది. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా భద్రాద్రి రామయ్యకు భక్తులు ఉన్నారని, కల్యాణ వేడుక ప్రత్యక్ష ప్రసారానికి అనుమతివ్వాలంటూ ఈసీకి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. 2019లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా శ్రీ వెంకటేశ్వర భక్తి చానల్‌లో స్వామివారి కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారని, రేడియోలో వ్యాఖ్యానం ప్రసారమైందని గుర్తుచేసింది. ప్రభుత్వ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని ఈసీ మంగళవారం సానుకూలంగా స్పందించింది.

రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి సీతారాముల ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. భద్రాద్రి శ్రీరాముని క్షేత్ర ప్రాధాన్యాన్ని దేశమంతటికీ చాటేలా ఘనంగా నవమి వేడుకలు నిర్వహించాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కాగా రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, ?సీతక్క తెలంగాణ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# సివిల్స్‌లో మెరిసిన పాలమూరు బిడ్డ

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్):**
సివిల్స్ తుది ఫలితాల్లో తెలంగాణకు చెందిన అనన్యరెడ్డి సత్తాచాటారు. తొలి ప్రయత్నంలోనే అసమాన ప్రతిభ కనబర్చి మూడో ర్యాంకు సాధించారు. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానే పాలమూరు బిడ్డ అనన్య.. ఆలిండియా 3వ ర్యాంకుతో మెరిశారు. అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం నిర్వహించిన సివిల్స్ పరీక్షల తుది ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) మంగళవారం ప్రకటించింది. ఈ ఫలితాల్లో ఆదిత్య శ్రీవాస్తవ (27) మొదటి ర్యాంకు, అనిమేశ్ ప్రధాన్(24) రెండో ర్యాంకు సాధించారు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకులకు చెందిన 22 ఏండ్ల అనన్యరెడ్డి మొదటి ప్రయత్నంలోనే మూడో ర్యాంకు సాధించారు.

పీకే సిద్ధార్థ్ రామ్‌కుమార్(27) నాలుగో ర్యాంకు, రుహాణి(28) ఐదో ర్యాంకు సాధించారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తోపాటు సివిల్ సర్వీసులు, గ్రూప్–ఏ, గ్రూప్ బీ సర్వీసులు కలిపి జాతీయ స్థాయిలో మొత్తం 1,016 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఇందులో 664 మంది పురుషులు, 352 మంది మహిళలు ఉన్నారు. టాప్ 25 ర్యాంకర్లలో 10 మంది మహిళలు కాగా 15 మంది పురుషులు ఉన్నారు. ర్యాంకులు సాధించినవారిలో తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు 40 మందికిపైగా ఉన్నట్టు తెలిసింది. జాతీయ స్థాయిలో నందల సాయికిరణ్ 27వ ర్యాంకు, మెరుగు కౌశిక్ 82వ ర్యాంకు, ప్రస్తుతం ఢిల్లీలో ఏసీపీగా ఉన్న సిద్దిపేట జిల్లా కొండపాకవాసి బుద్ధి అఖిల్‌యాదవ్ 321 ర్యాంకు సాధించి ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. సివిల్స్‌లో మెరిసిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నుంచి ఈ సారి 50పైగా అభ్యర్థులు సివిల్స్‌కు ఎంపిక కావడం పట్ల సీఎం ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన పాలమూరు బిడ్డ దోనూరి అనన్యరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

గత ఏడాది ఐపీఎస్.. ఇప్పుడు ఐఏఎస్

సివిల్స్ ఫలితాల్లో మొదటి ఐదు ర్యాంకులు సాధించిన వారిలో ముగ్గురు 2022లోనూ సివిల్స్‌లో ఉత్తీర్ణులయ్యారు. 2022 సివిల్స్ పరీక్షలో ఆదిత్య శ్రీవాస్తవ 236వ ర్యాంకు, పీకే సిద్ధార్థ్ రామ్‌కుమార్ 121వ ర్యాంకు, రుహాణి 159వ ర్యాంకు సాధించారు. ఈ ముగ్గురు గత ఏడాదే ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ప్రస్తుతం వీరు హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు.

బరిలో 10 లక్షలు.. వెయ్యి మంది ఎంపిక

సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష గత ఏడాది మే 28న జరిగింది. ఈ పరీక్షకు 10,16,850 మంది దరఖాస్తు చేసుకోగా 5,92,141 మంది హాజరయ్యారు. వీరిలో 14,624 మంది మెయిన్ పరీక్షకు అర్హత సాధించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన మెయిన్ పరీక్షలో 2,855 మంది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు. వీరిలో 1,016 మంది తుది ఫలితాల్లో ఉత్తీర్ణులయ్యారు. 347 మంది జనరల్ క్యాటగిరీలో, 115 మంది ఆర్థికంగా వెనుకబడినవర్గాల (ఈడబ్ల్యూఎస్) క్యాటగిరీలో, 303 మంది ఓబీసీ, 165 మంది ఎస్సీ, 86 మంది ఎస్టీ క్యాటగిరీల నుంచి ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలను http:// www.upsc.gov.in వెబ్‌సైట్‌లో యూపీఎస్సీ అందుబాటులో ఉంచింది. 15 రోజుల్లోగా మార్కుల వివరాలను కూడా వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని ప్రకటించింది.

ఉద్యోగం వదిలి..ఫస్ట్ ర్యాంకు సాధించి

సివిల్స్ ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించిన ఆదిత్య శ్రీవాస్తవ స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో. ఆయన తండ్రి అజయ్ శ్రీవాస్తవ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్)లో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. చిన్ననాటి నుంచి చదువుల్లో ముందుండే ఆదిత్య 12వ తరగతిలో 95 శాతం మార్కులు సాధించారు. ఐఐటీ కాన్పూర్ నుంచి బీటెక్, ఎంటెక్ పూర్తి చేశారు. 2019లో ఆయన బెంగళూరులోని గోల్డ్‌మెన్ శాక్స్‌లో ఉద్యోగం సాధించారు. 15 నెలలపాటు కార్పొరేట్ విధులు నిర్వర్తించి, లక్షల్లో వేతనం అందుకున్న తర్వాత ఆయన సివిల్స్‌పై ఆసక్తితో ఉద్యోగాన్ని వదులుకొని ఇటు వైపు అడుగులు వేశారు. 2022లోనూ ఆయన సివిల్స్‌లో 236వ ర్యాంకు సాధించి ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. చదువు పూర్తయ్యాక ఆర్థిక భద్రత సాధించాలనే ఆలోచనతో కార్పొరేట్ ఉద్యోగంలో చేరానని, అయితే డబ్బు మాత్రమే అంతిమ ప్రేరణ కాదని గ్రహించి సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమవ్వాలని నిర్ణయించుకున్నట్టు ఆదిత్య తన మాక్ ఇంటర్వ్యూలో తెలిపారు. అట్టడుగు స్థాయిలో ప్రభావం చూపడానికి, వ్యవస్థకు తనవంతు సహకారాన్ని అందించడానికి ఇది ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు.

ఐపీఎస్ వదిలి.. ఐఏఎస్ సాధించా16వ ర్యాంకర్ అయాన్ జైన్

గతేడాది సివిల్స్‌లో ఐపీఎస్ వచ్చినా చేరకుండా ఈ ఏడాది ఐఏఎస్ సాధించానని ఢిల్లీకి చెందిన అయాన్ జైన్ తెలిపారు. మంగళవారం యూపీఎస్సీ ప్రకటించిన సివిల్స్–2023 ఫలితాల్లో ఆల్ ఇండియా 16వ ర్యాంక్ సాధించిన అయాన్ ఫోన్‌లో 'నమస్తే ప్రతినిధి'తో మాట్లాడారు. ఢిల్లీలోనే విద్యాభ్యాసమంతా పూర్తి చేసినట్టు అయాన్ చెప్పారు. ఐఐటీ ఢిల్లీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి మూడో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించానని తెలిపారు. రెండో ప్రయత్నంలో ఐపీఎస్ వచ్చినప్పటికీ ఐఏఎస్ వైపే దృష్టి సారించినట్టు పేర్కొన్నారు. మ్యాథ్స్ ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంచుకొని సివిల్స్‌లో ర్యాంకు పొందానని చెప్పారు. సివిల్స్ రాయాలనుకొనే వారు మొదట పరీక్షను విశ్లేషించుకోవాలని, తర్వాత అవగాహన ఏర్పర్చుకుని ప్రిపరేషన్ కొనసాగిస్తే విజయం సాధించవచ్చని ఆయన సూచించారు.

# సుశిక్షితులైన సైనికుల్లా సమరోత్సాహంతో పని చేయాలి...

**ప్రతి గుమ్మాన్ని టచ్ చేయాలి..కార్యకర్తలే రథసారధులు..**
**కార్యకర్తలపై ఈగ వాలినా సహించను..**
**అసమర్థ కాంగ్రెస్ ను తరమాలి...**
**నామను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలి..**
**ప్రజలు కసితో ఉన్నారు..**
**అన్నదమ్ముల్లా సమైక్యంగా పని చేద్దాం..**
**ఖమ్మంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**









ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 16 ( అక్షరంన్యూస్)

ప్రతి కార్యకర్త సుశిక్షితుల్కెన సైనికుల్లా ప్రజా క్షేత్రంలో పని చేసి, తన విజయానికి శ్రమించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మమత ఆస్పత్రి ప్రాంగణంలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ ఖమ్మం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు.బూత్ స్థాయి, మండల స్థాయి కమిటీలు వేసుకుని, ప్రతి ఇంటికి వెళ్ళి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించి,చ్కెతన్యపర్చి ఓట్లను సమీకరించాలని పేర్కొన్నారు. ప్రతి గుమ్మాన్ని సందర్శించి, అన్నదమ్ముల్లా పని చేసి తన గెలుపునకు కృషి చేయాలన్నారు.కార్యకర్తలే పార్టీ రథసారధులని, వారి కృషి వల్లనే తమకు పదవులు వచ్చాయని, వారి వల్లనే ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. కార్యకర్తలపై ఈగ వాలినా సహించేదిలేదన్నారు. అధికారం లేకపోయినా వారికి ఈ అయిదేళ్లు అండగా ఉండి,కష్టకాలంలో ఆదుకుంటానని చెప్పారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపించే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని, ఆ రెండు పార్టీల వారు తెలంగాణ ప్రయోజనాలు గురించి పట్టవని, ఏనాడు పార్లమెంట్‌లో తెలంగాణ గురించిన మాట్లాడలేదని, కానీ ఇక్కడకు వచ్చి, ఓట్లు మాత్రం అడుతున్నారని అన్నారు. ప్రజలు ఆలోచించాలన్నారు.ప్రస్థుత సమయంలో తెలంగాణ గొంతుకల్కె మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైనా ఉందని చెప్పారు. మాయ,మోసపు మాటలు చెప్పి 420 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి తిలోదకాలు ఇచ్చిన అసమర్ద కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని నామ అన్నారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని గ్రహించిన ప్రజల్లో మార్పు వచ్చిందని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టి,సమరోత్సాహంతో పని చేయాలన్నారు. అధికారంలో లేమని అధ్కెర్యపడొద్దని,అయిదేళ్లు మీకు అండగా ఉండి, ఆదుకుంటానని నామ భరోసా నింపారు.దేనికీ భయపడే ప్రసక్తే లేదని,ఇప్పుడే జ్కెలుకు వెళ్ళి పార్టీ కార్యకర్తలను కలిసి,ధ్కెర్యం చెప్పి వచ్చానని స్పష్టం చేశారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు ఇక నిశ్చబ్ధాన్ని వీడి ప్రజాక్షేత్రంలోకి దూకి,నామ విజయానికి పని చేయాలని అన్నారు. కొందరు స్వార్థంతో పార్టీని వీడిపోయినా నామ నాగేశ్వరరావు కష్టకాలంలో కేసీఆర్‌కు అండగా ఉండి,తనను నమ్ముకున్న ప్రజలతోనే ఉన్నారని, ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఎక్కడి వారు అక్కడ ఉవ్వెత్తున కదలి,నామకు విజయాన్ని చేకూర్చాలన్నారు.జాతిపిత లాంటి నాయకుడు కేసీఆర్ అని,రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు ఇప్పుడు ప్రజలు ఎంతో బాధపడుతున్నారని,చేసిన తప్పిదాన్ని గ్రహించి, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారని అన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు ప్రజలు నాలిక్కరుసుకుని బాధపడుతూ కసిగా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కేసులకు భయపడే ప్రసక్తేలేదని, అందరం కలిసి సమైఖ్యంగా, సంఘటితంగా పని చేసి, నామ నాగేశ్వరరావును గతానికి మించిన మెజార్టీతో గెలిపించుకుందామని స్పష్టం చేశారు.నామ గెలిస్తే కేసీఆర్ సంతోషపడతారని,మనకు మంచి గౌరవం దక్కుతుందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని వినిపించి,తెలంగాణ ప్రయోజనాలు కాపాడిన నామ గెలుపు కోసం అందరం సర్వశక్తులు ఒడ్డి పని చేయాలని వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ నేతృత్వంలో నామ నాగేశ్వరరావును, వద్దిరాజు రవిచంద్రను శాలువతో ఘనంగా సన్మానించారు.పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ మాజీ ఛ్కెర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ ఏఎంసీ ఛ్కెర్మన్ ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ ఛ్కెర్మన్ బచ్చు విజయకుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛ్కెర్మన్ ఖమర్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్,మోతారపు సుధాకర్, పార్టీ రఘునాధపాలెం మండల అధ్యక్షులు వీరూనాయక్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, వలరాజు, రుద్రగాని శ్రీదేవి, జ్యోతిరెడ్డి, గాదె అమృత, ప్రసన్న, నాగండ్ల జ్యోతి, డోలే లక్ష్మీ, సరిపూడి సతీష్, రుద్ర ప్రదీప్, తోట ఉమారాణి, జశ్వంత్, రవి, మాటేటి అరుణ, ధనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు పెంచాలని కూలీల నిరసన



శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 16(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం మొలంగూర్ కావేరి సీడ్స్ యజమాన్యం కనీస వేతనాలు పెంచడం లేదని ఏఐటిసియు, సిఐటియు నాయకులు బీహార్ కూలీల తో ప్లాంట్ ఎదుట నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు పెరుగుతున్న క్రమంలో బీహార్ కూలీలకు కనీస వేతనం పెంచాలని యజమాన్యాన్నిపై నిరసన తెలిపారు.బీహార్ రాష్ట్రం నుండి తెలంగాణకు వలస కూలీలుగాజీవన ఉపాధి పొందడానికి వచ్చారు.కావేరి సీడ్ యజమాన్యం వారిని అణువుగా చేసుకుని వారి కష్టానికి తగ్గ ఫలితం అందించడం లేదని బీహార్ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూలీలకు శ్రమను దోచుకుని తగిన వేతనం అందించడం లేదని కార్మిక నాయకులు విమర్శించారు. కూలీలకు కనీస వేతనం పెంచాలని కావేరి సీడ్ ఎదుట నిరసన తెలిపారు.కావేరి సీడ్ యజమాన్యం కూలీలకు కనీస వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. శ్రమకు దోపిడీ అవుతున్న కూలీలకు కలిస వేతనం పెన్షన్ లేని యెడల నిరసనను ఉద్రిక్తం చేస్తామని యజమానియాన్నీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏటిసియు కార్యదర్శి పిట్టల సమ్మయ్య, సిఐటియు మండల అధ్యక్షుడు బాబన్న సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## గడప గడపకు కరపత్రల పంపిణీ చేసిన బిజెపి నాయకులు



శంకరపట్నం/కరీంనగర్/ఏప్రిల్16( అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం మొలంగూర్,గుడాట్పల్లి,నల్లంకపల్లి గ్రామాలలో 117 బూత్ స్థాయిలో గడపగడపకు ఎనిమిదేళ్ల మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను మంగళవారం బిజెపి నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందే దిశగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని అన్నారు.నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను గ్రామాలలో ప్రతి గడపకు వెళ్లి కరపత్రాల ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు దండు కొమురయ్య,మండల నాయకులు నరేందర్,తిరుపతిరెడ్డి,బుత్ అధ్యక్షుడు సంజీవరెడ్డి,పొద్దుటూరి భాస్కర్ రెడ్డి,పొద్దుటూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ లో కేంద్ర బలగాల, పోలీసుల కవాతు.





శంకరపట్నం/కరీంనగర్/ ఏప్రిల్ 16( అక్షరం న్యూస్)

మండలంలోని లింగాపూర్ గ్రామంలో సోమవారం సాయుధ బలగాలతో పోలీసులకు నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్ సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కేసు నమోదు చేస్తామన్నారు. అభ్యర్థులను స్వేచ్ఛగా ప్రచారం చేసుకోనివ్వాలని అడ్డుకుంటే ఉపేక్షించమన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 18న పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్.. కలెక్టర్

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 16( అక్షరంన్యూస్)

ఖమ్మం, సాధారణ లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని ఈ నెల 18న నోటిఫికేషన్ రానున్నందున ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల స్వీకరణ ఈ నెల 18 నుండి 25 వరకు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు చేపడతారు. కలెక్టరేట్ కు దరఖాస్తుల సమర్పణకు వచ్చే ప్రజలు దీనిని గమనించాలని, పై తేదీలలో సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు మాత్రమే కలెక్టరేట్ కు దరఖాస్తుదారులు రావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.
ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని, మిగతా సమయాల్లో కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు.



# గెలిపిస్తే ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ..

**ఖమ్మం బీజేపీ తాండ్ర అభ్యర్థి వినోద్ రావు**
**సత్తుపల్లి నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కార్లతో భారీ ర్యాలీ..**



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)







గత పాలకులు అభివృద్ధిని విస్మరించి వెనుకబాటుకు కారణమయ్యారని, తనకు
ఎంపీగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి
పూచీ తనదని ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హామీ ఇచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గం లోఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లాడ మండలం లోని మల్లారం, బాలంపేట, అన్నారుగూడెం, బిల్లుపాడు వెంగన్నపేట గ్రామాలలో అయన మంగళవారం పర్యటించి ఓటరు మహాశయులను ఓట్లు అభ్యర్థిస్తూ ప్రసంగిస్తూ ప్రచారం నిర్వహించారు. తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటన ప్రచార కార్యక్రమంలో అభ్యర్థ తాండ్ర వినోదరావు తో పాటుగా జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజులు, కలసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లారం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఈఅభివృద్ధి ఇంకా కొనసాగాలంటే మరొక్క మారు నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని వారి సైనికుడుగా మీ ముందుకు వచ్చానని మీ ఆశీర్వాదం కావాలని ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం బాలపేట్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలను కలిసి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.
తదుపరి అన్నారుగూడెం చేరుకున్నప్పుడు
ప్రజలు డప్పుచప్పుళ్లతో, కళాకారుల తో
కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ గతంలోఅన్ని పార్టీలకూ అవకాశం ఇచ్చారని ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక ప్రజలను మోసం చేశారని ఈసారి అలా మోసపోవద్దని దేశంలో మచ్చలేని అవినీతి చేయని నిష్ణాతుడైన ప్రధానమంత్రి అభ్యర్థి నైన నాకు ఓటు వేయాలని వచ్చే ఎన్నికలలో
తనకు అవకాశం కల్పిస్తే జిల్లాకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధిచేస్తానన్నారు.
అనంతరం బిల్లుపాడు గ్రామస్థులతో మాట్లాడుతూ- అయిదు వందల సంవత్సరాల అయోధ్య రామ మందిర కలను సాకారం చేసిన మహనీయుడు నరేంద్ర మోడీని, మరో సారి బీజేపీకి అవకాశం ఇస్తే వచ్చే అయిదు సంవత్సరాలలో చేసే గణనీయమైన అభివృద్ధి సాధించి భారత్ ను తిరుగులేని శక్తిగా తీర్చు దిద్దుతారని అందుకని మరో మారు మోడీకి మనమంతా బాసటగా నిలిచి ఆయనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు జిల్లా అధికార ప్రతినిధి పగిడాల మధు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ తల్లాడ మండల నాయకులు
గాదె కృష్ణారావు, చౌడ నాగేశ్వరరావు, నరేష్,
ఎల్లంకి సుధాకర్, రాయల రమేష్, తొండపు మధుసూదనరావు, కటుకురి రవితేజ, కొమ్మినేని రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# గుడి చెరువు పనులు వేగంగా పూర్తి చేయాలి....!

**కలెక్టర్ అనురాగ్ జయంతి.**

**కొనసాగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన.**





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 16 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి స్వామి గుడి చెరువు అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గుడి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ చెరువులో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పనులు, సుందరంగా, ఆకర్షణీయంగా సంప్రదాయ బద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. పిల్లల ఆట స్థలాలు, వాకింగ్ ఏరియా, ఓపెన్ జిమ్ తదితర పనులన్నీ రానున్న జూన్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. గుత్తేదారు పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని, లేదంటే కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్ట్ పెట్టాల్సి ఉంటుందని అధికారులను ఆదేశించారు.సూర్య నమస్కారాలు, ఇతర విగ్రహాలకు పెయింటింగ్ పనులు కొనసాగుతున్నాయని, రంజాన్ , వరుస సెలవుల కారణంగా పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

అనంతరం అక్కడి నుంచి గుడి చెరువు ఆవరణలో కొనసాగుతున్న శివార్చన స్టేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని ఆలయ ఈఈకి కలెక్టర్ సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పార్క్ ను కలెక్టర్ పరిశీలించారు. పార్క్ లో పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు, అలాగే మొక్కలు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టమ్, బెంచీలు, వివిధ రకాల ఆర్ట్స్ వేయనున్నారు. ఈ పనులు వచ్చే నెల వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**చెరువులు ఆక్రమణకు గురికావద్దు**

వేములవాడ పరిధిలోని చెరువులను గుర్తించి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, వాటికి హద్దులు పెట్టాలని రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, టూరిజం డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సారీ, ఆలయ ఈఈ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేని కి వినతి**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఏప్రిల్ 16/ అక్షరం న్యూస్**

చుంచుపల్లి మండలం కొమరం భీం కాలనీ లో పేదలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులతో మాట్లాడారు. నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, కొమరం భీం కాలనీ వాసులు బాలు, జబ్బ సంధ్యారాణి, నాగదుర్గ, రాములు, కొమరం వెంకటేష్,రాము, జానకి దేవి,రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలి

**పోలీస్ అధికారులతో కలెక్టర్**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్ )**

నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నూతన కలెక్టరేట్ కార్యాలయ ఎంట్రెన్స్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోకసభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు. ఉదయం

11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన తెలిపారు. నామినేషన్ సమయంలో నూతన కలెక్టరేట్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు చర్యలు ఉండాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రక్రియ అంతా పూర్తి నిఘాతో ఉండేందుకు ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, అదనపు డిసిపి ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణ మూర్తి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపటినుండి నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)**

రేపటి నుండి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నామినేషన్ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు

100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని, ప్రపోజర్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని, ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 26న అదే ఛాంబర్ లో స్క్రూటిని ప్రక్రియ చేపట్టబడుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 29, మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. ఉపసంహరణ కు అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏ లో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్ లో అన్ని కాలమ్ లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు. ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు, మిగతా అభ్యర్థులకు రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అంతా సిసి టివి కెమెరాల నిఘా ఉంటుందని, ఎన్నికల సంఘానికి లైవ్ టెలికాస్ట్ అవుతుందని, ప్రతిదీ రికార్డ్ అవుతుందని ఆయన అన్నారు. ఈ నెల 17 న వ్యయ పరిశీలకులు, 23న సాధారణ, పోలీస్ పరిశీలకులు జిల్లాకు రానున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు, ఎస్ఎస్టీ టీములు ఈ నెల 18 నుండి పనిచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 102 కేసులు నమోదు అయినట్లు, 96 మద్యం కేసులు ఉన్నట్లు, రూ. 1.50 కోటి నగదు సీజ్ చేసినట్లు ఆయన అన్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగానే నిఘాను పటిష్టం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో ఎవరైనా ధన, మద్యం, ప్రలోభాలు, బెదిరింపులకు గురిచేస్తే సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేల్ డీడ్ పత్రాలు మిస్సింగ్...!

**ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇచ్చిన వ్యక్తులకు తగిన బహుమతి...**




**మెదక్ బ్యూరో, గుమ్మడిదల, ఏప్రిల్ 16(అక్షరం న్యూస్):**

ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్లు మిస్ అయినట్లు బాధితుడు వినయ్ కుమార్ సింగ్ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం విలేకరులతో పేర్కొన్నారు. మంగళవారం అయన గుమ్మడిదల విలేకరులతో మాట్లాడారు. బ్యాంక్ ఉద్యోగికి చెందిన స్థిరస్తి కాగితలు సేల్ డీడ్ నంబర్ - 9920/2017 ఒరిజినల్ డాక్యుమెంట్లు గత నెల మార్చి 12, 2024 న అన్నారం నుండి గాగిల్లాపూర్ మధ్య హైవే 765డి రహదారిలో పత్రాలు పోయాయని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రకృతి నివాస్, అన్నారం కు బాధితుడు వినయ్ కుమార్ గుమ్మడిదల పోలీసులకు పిర్యాదు చేశారు... ఈ లింక్ డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికితే సెల్ నంబర్..ం918790547117 ఫోన్ చేసి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుంది.. పై విషయమై గుమ్మడిదల పోలీసులకు పిర్యాదు చేసినట్లు బాధితుడు వినయ్ కుమార్ విలేకరులతో పేర్కొన్నారు...




# గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...!

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**గల్ఫ్ కార్మిక సంఘనాయకులతో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది.**

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఏప్రిల్ - 16 (అక్షరం న్యూస్):

హైదరాబాద్ లోని హోటల్ తాజ్ డెక్కన్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై గల్ఫ్ కార్మిక సంఘనాయకుల సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు...

వారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.. గల్ఫ్ కార్మికుల సంక్షేమర్థం తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.. గత ఎన్నికల సమయంలో గడపగడప ఇంటికి ప్రచారం వెళ్ళినప్పుడు ప్రతి గల్ఫ్ కార్మికుడి కుటుంబ సభ్యులు నాకు అండగా నిలుచొని నా గెలుపులో భాగస్వామ్యం అయ్యారని వారికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు..గల్ఫ్ కి వెళ్ళిన ప్రతి కార్మికుడు క్షేమంగా ఇంటికి రావాలని కోరుకుంటామని కానీ అనుకోని పరిస్థితుల వల్ల ఏదైనా జరిగితే గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో లక్ష రూపాయలు ఇచ్చిందని మళ్లీ 10 సంవత్సరాల తర్వాత ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదు లక్షలు పరిహారం అందిస్తుందన్నారు..

గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గల్ఫ్ కార్మికులను వారి సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.. వారు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 100 కోట్లు ఇస్తాం అని చెప్పి మోసం చేసారని అన్నారు.. గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో శంషాబాద్ రాజీవ్ విమానాశ్రయం వారి లెక్కల ప్రకారం సుమారు 2000 వరకు పార్థివ దేహాలు గల్ఫ్ దేశాల నుండి వచ్చాయని, వారి కుటుంబ సభ్యులును ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు..

ఎన్నికల అప్పుడు ఎన్నికల మేనిఫెస్టో సబ్ కమిటీ చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఐదు లక్షల పరిహారం అందజేస్తామని చెప్పామని, అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి చెక్కును రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో మరిపెల్లి, బావుసాయిపేట గ్రామాల్లో చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశామని గుర్తు చేశారు...

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యుల పిల్లలకు గురుకులాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని కోరారు..రాష్ట్రంలో గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు కేరళ తరహా పాలసీ తీసుకువచ్చేందుకు పరిశీలిస్తున్నామని,తెలంగాణ వర్క్స్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..



# భద్రాచలం చేరుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**భద్రాద్రి జిల్లా /భద్రాచలం/ ఏప్రిల్.16/ అక్షరం న్యూస్**

భద్రాచలం చేరుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి పుష్ప గుచ్చాన్ని అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్, సమాచార, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అనంతరంఐటీసీ విశ్రాంతి భవనానికి విచ్చేసిన ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు.

# అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 16 :**

తల్లులకు గర్భిణులకు చిన్నారులకు పౌష్టికాహారం అందించే అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరస్వతి అన్నారు. మండలంలోని కొనాలలో ఆంగన్ వాడి కేంద్రాల్లో స్కూల్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై బుధవారం హాజరై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడి. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటో పాటలతో బోధన చేయడం ద్వారా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు వీలుంటున్నన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు చిన్నారులు తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని దీనిపై అంగన్ వాడి టీచర్లు అవగాహన కల్పించిన కల్పించాలని సూచించారు. గుడ్లు పాలు పౌష్టికాహారం అందించడంలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హామీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత...

- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్.,
- ఎన్నికల నిబంధనల మీద సిబ్బందికి అవగాహన కల్పించేలా చర్యలు.



శేరిలింగంపల్లి ఏప్రిల్ 16 అక్షరం ప్రతినిధి త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసిపి లు ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ. లోక్ సభ ఎన్నికలను పకడ్భద్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలన్నారు.

సైబరాబాద్ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా ఉచితాలను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు.

### క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బంది

ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు.

ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని మరియు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు.

### పూర్తి నిఘా ఉంచాలని...

ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యల పై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక ప్రాంతాలను విధిగా పర్యటిస్తూ అట్టి ప్రాంతాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవీస్, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ డా. జి. వినీత్, ఐపీఎస్., మేడ్చల్ డీసీపీ నితికా పంత్, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఐపీఎస్., డీసీపీ కె. ప్రసాద్, ఉమెన్ %డ% చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, ఎస్‌బి డీసీపీ సాయిశ్రీ, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ డివి శ్రీనివాసరావు, ఐపీఎస్., మేడ్చల్ ఎస్ఓటీ డీసీపీ డి. శ్రీనివాస్, ఏడీసీపీలు, ఏసీపీలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కేశవాపురంలో ఘనంగా సీతారామాంజనేయ స్వామి వార్షికోత్సవం...



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

కేశవపురం గ్రామంలో కొలువైనటువంటి శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులతో హోమగుండంతో విశిష్ట పూజలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమం లో వనిగండ్ల పిచ్చయ్య కృష్ణకుమారి వనిగిండ్ల కోటేశ్వరరావు పద్మావతి చావా తిరుమలరావు శోభారాణి సాదం రమేష్ కృష్ణకుమారి చావా విష్ణువర్ధన్ రావు కల్పన దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కట్టా రమాకాంత్.భక్త బృందా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో

మాజీ సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు అందరూ విశేషంగా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

శ్రీశ్రీశ్రీ కురవి వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్,సాదు రమేష్ రెడ్డి, తుపాకుల ఎలగొండ స్వామి, విక్రమ్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం తరలించిన సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి ..



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు మేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఖమ్మం గోశాలకు 40 ట్రాక్టర్ ల గడ్డి కట్టలు అందించారు. సత్తుపల్లి పట్టణం వర్షా భావ ప్రభావం వల్ల గడ్డి కూడా బంగారం లా మారిన పరిస్థితులో తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిలుపు మేరకు సత్తుపల్లి నియోజకవర్గం డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం నుండి సుమారు 40 ట్రాక్టర్ ల గడ్డి ట్రాక్టర్ లను ఖమ్మం "గోశాలకు " జండా ఊపి ట్రాక్టర్ లను పంపించిన సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ శ్రేణులు. మాట్లాడుతూ గోశాలకు తుమ్మల పిలుపు మేరకు గడ్డిని అందించిన రైతు సోదరులకు ప్రత్యేక ధన్యవాదములు. సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి వల్ల 40 ట్రాక్టర్ ల గడ్డిని అందించటం జరిగింది. ఇంతటి మంచి కార్యక్రమం లో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు.రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మలకి హృదయపూర్వక ధన్యవాదములు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, పట్టణ ప్రముఖులు చాలాసాని సాంబశివరావు, ఇమ్మనేని ప్రసాద్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె చెన్నారావు, పట్టణ నాయకులు కమల్ పాషా,వినుకొండ కృష్ణ,కొప్పుల నరేంద్ర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,దొడ్డకుల గోపాల్ రావు,టోపీ శ్రీను మరియు సత్తుపల్లి మండలం, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ దీక్షలు చేయడం హాస్యాస్పదం

.ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-16(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, గుండం నర్సయ్య లు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకొచ్చి వందలాది మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని, బీజేపీ నాయకులు దీక్షలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని అన్నారు.ఇటీవల కురిసిన వడగండ్ల వానకు కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా తీసుకురాని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి రైతుల పట్ల కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదమన్నారు .గతంలో వరి ధాన్యం కొనుగోలులో బీఆర్ఎస్, బిజెపి పార్టీలు వరి ధాన్యం కొనుగోలులో జాప్యం చేసి రైతులను అరి గోస పెట్టిన సంగతి తెలంగాణ ప్రజలు ఇంకా మర్చిపోలేదు అన్నారు.ప్రస్తుతం ఇప్పటికే 2.69 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు అని చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు చేసి తీరుతం అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తున్న కూడా ప్రభుత్వం పై బురద జల్లె ప్రయత్నం ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించడం ఖాయం అన్నారు. ఎన్నికల నేపథ్యంలో దొంగ దీక్షలు దొంగ నాటకాలు మానుకొని ఎలక్షన్ కలెక్షన్ లాగా కాకుండా తెలంగాణ కు ఉపయోగపడే పనులు చేయండి అని హితవు పలికారు.బిఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజి రెడ్డి ,పాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి ,ఎస్సీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, శీల ప్రశాంత్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, నామాపూర్, వెంకట్రావుపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె భాను రెడ్డి, కస్తూరి రాజి రెడ్డి, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, వెల్ముల రాం రెడ్డి, గూడ లక్ష్మా రెడ్డి, మామి%శీ%డ్ల ఆంజనేయులు, పొతారం నవీన్ గౌడ్, శివ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/ఏప్రిల్-16(అక్షరం న్యూస్)

క్యాన్సర్ వ్యాధి తో బాధ పడుతు..జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ ం ం గ ళ వా ం ం చొటుచేసుకుంది పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బొప్ప బాలయ్య(67) క్యాన్సర్ వ్యాధి సోకడం తో నయం కానీ జబ్బు అని జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి మృతి చెందాడని తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు.ఉన్నారని,మృతుని అన్న కొడుకు బొప్పా అనిల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు

## భాజపా నాయకుల విస్తృత ప్రచారం



హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్):

బిజెపి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ విజయాన్ని కాంక్షిస్తూ బిజెపి నాయకులు, కార్యకర్తలు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. భారత్ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మోడీని మూడోసారి అధికారంలోకి తీసుకురావడానికి బండి సంజయ్ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య, గండు సారయ్య, ఊస కోయిల కిషన్, గుండెల్లి సదానందం, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, చిదురాల రమేష్, దొంగల రాణా, బండారి కరుణాకర్, కులుగు కరుణాకర్, బొజ్జపూరి పృథ్వీరాజ్, అయిత సాయి తేజ, నోముల బిక్షపతి, బైరి సదానందం, మాడుగుల అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి నీటిని రామగుండంకు అందించినాకే ఇతర ప్రాంతాలకు..

**ఎన్ టి పి సి లో ఆరు డివిజన్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్**



జ్యోతి నగర్ ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి రామగుండం నియోజకవర్గానికి సరిపడు తాగునీరును అందించినాకే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఫోన్ ద్వారా తెలిపానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు, మంగళవారం రాత్రి ఎన్టిపిసి లోని నాలుగవ డివిజన్ కృష్ణా నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా విక్రమ్ సింహారావ్ అపార్ట్మెంట్లో ఆయన కాలనీవాసులతో మాట్లాడుతూ వేసవి సందర్భంగా రామగుండంలో నీటి కొరత ఏర్పడుతుందని ఇందుకోసం స్థానిక గోదావరి నదిపై ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి రామగుండం నియోజకవర్గానికి సరిపడు తాగునీరు అందించాకే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు అందించాలని ఈ రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ ద్వారా తెలిపానని అన్నారు, అదేవిధంగా ఎన్ టి పి సి పరిధిలోని ఆరు డివిజన్లలో రోడ్లు డ్రైనేజీలు తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను జరిపేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని అన్నారు, ఎన్ టి పి సి ఎస్ ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల ఈ ప్రాంతం ఇప్పటివరకు అభివృద్ధి జరగలేదని అన్నారు ఇకనుండి ఎన్టిపిసి సింగరేణి చెందిన సిఎస్ఆర్ నిధులన్నీ ఎన్ టి పి సి గోదావరిఖని ప్రాంతంలోనే అభివృద్ధి కోసం వినియోగిస్తామని అన్నారు, నాలుగో డివిజన్ శాలపల్లి రోడ్డు అభివృద్ధి కోసం ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధి నిర్లక్ష్యం చేయడం వల్లనే అభివృద్ధి జరగలేదని అన్నారు, కృష్ణా నగర్ కాలనీ రోడ్లన్నీ ఎన్నికల కోడ్ మోయగానే అభివృద్ధి జరిగేలా ఏర్పాటు చేస్తానని అన్నారు, గోదావరిఖని ప్రాంతంలోని ప్రధాన రోడ్లన్నీ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలిపాక సుజాత అసిఫ్ పాషా బోడిగా భరత్ గౌడ్ తిరుపతి ఆసిఫ్ పాషా రాజమౌళి కృష్ణారెడ్డి అబ్బాస్ కోలను వెంకటరెడ్డి ఏ కృష్ణ రెడ్డి నరసింహారెడ్డి మచ్చకుర్తి రమేష్ రఘుపతిరావు అర్జున్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోసాలకు పాల్పడిన వ్యక్తుల పై కేసు నమోదు

**ఐదుగురు వ్యక్తులు అరెస్ట్**



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) ఏప్రిల్ 16: కష్టపడకుండా సునాయసంగా డబ్బులు సంపాదించి కోటీశ్వర్లు కావాలని ఆశపడి ఓ వ్యక్తిని మోసం చేసిన ఐదుగురి వ్యక్తుల పై కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కింగ్ విలియమ్స్ హైదరాబాదు. జాన్ బెంజిమెన్ వరంగల్లు, జోసఫ్ సోలోమోన్ నేరేడ్మేట్ సికింద్రాబాదు, రాజ్ కుమార్ జైన్, మల్కాజిగిరి, షేక్ అక్బర్ మూడు చెక్కలపల్లికి చెందిన ఐదుగురు ఓ మూటగా ఏర్పాడి డబ్బులు సంపాదించి కోటిశ్వర్లు కావాలని లోబో కయిన్ గుర్తు తెలియని వ్యక్తి దగ్గర కొనుగోలు చేసి ఆదే కయిన్ హన్మకొండలోని రాజు అనే వ్యక్తికి రూ.25కోట్లకు విక్రయిస్తామని ఈ కయిన్కు అద్భుతమైన శక్తి ఉందని, ఈ కయిన్ ఎవ్వరి దగ్గర ఉంటుందో వారికి ఎదుర ఉండదని తెలిపారు. దీంతో రాజు కొనుగోలు చేస్తానని చెప్పి రూ. 50 వేలు ఆడ్వాన్స్ ఇచ్చాడు. తిరుగు ప్రయాణంలో పోలీసులు పోట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని కోమాల్ల బస్టాండ్ సమీపంలో స్కార్పి యో వాహానంలో వచ్చిన ఐదుగురు పోలీసులను చూసి వాహానాన్ని తిప్పుకొని స్పీడ్ గా వెల్లుచున్నారు. దీనిని గమనించిన పోలీసులు వెంబడించి పట్టుకోగా అసలు విషయం బయపడింది. వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తె లిపారు. మండల ప్రజలు ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని తెలిపారు.

## నేడే శ్రీరామనవమి

- **ముస్తాబైన పలు హనుమాన్ ఆలయాలు**
- **సర్దార్ నగర్ హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహొత్సవం**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్): ఈరోజు శ్రీరామనవమి పండగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహొత్సవం పలు హనుమాన్ ఆలయంలో ముస్తాబై అంగరంగ వైభవంగా జరగనున్నాయి. శ్రీరామనవమి పండగ పురస్కరించుకొని ఈరోజు సిరిసిల్ల పట్టణం సర్దార్ నగర్ లోని గురుకులాశ్రమ హనుమాన్ దేవాలయంలో సీతారామ కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు బూట్ల సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్ర ఆరాధన స్వామివారికి మంగళ స్నాపనం, పంచామృతాభిషేకం, అర్చన యజ్ఞము జరుగును. ఉదయం 8-35 నిమిషాలకు ఎదురుకోలు మధ్యాహ్నము 12-45 నిమిషాలకు పూర్ణాహుతి, 12-55 నిమిషాలకు సీతారాముల కళ్యాణ మహొత్సవం పట్టాభిషేకం మహా హారతి జరుగును. అనంతరం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం జరుగును. కావున భక్తులెల్లరు సీతారామ కళ్యాణం మహొత్సవం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు.

## ఆయిల్ ఫామ్ వంటి దిగుబడి ప్రారంభం

**ఆయిల్ ఫామ్ తోటలో గెలలు కోసిన దృశ్యం**



గద్వాల్ జిల్లా/అయిజ మండల/ఏప్రిల్16/అక్షరం న్యూస్:-మండలం పరిధిలోజోగులాంబ జిల్లా ఉద్యానవణ శాఖ అధికారి ఎంఏ అక్బర్, ఫీల్డ్ అసిస్టెంట్ యుగంధర్ ఆదేశాలతో ఆయిల్ఫామ్ తోటలో వండించిన మొదటి వంట దిగుబడిని రైతు ప్రభాకర్ తంఢ్రి పెద్ద సంజన్న ఆయిల్ ఫామ్ గెలలను కోశారు. ఈ సందర్భంగా రైతు ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖా అధికారులు మన జిల్లాలో ఫామ్ ఆయిల్ పంట వేయడానికి భూములు ఎంతో అనుకూలంగా ఉన్నాయని చెప్పడంతో నేను 5 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోట వేశానని అన్నారు. 3 సంవత్సరాల 7 నెలలకే మంచి దిగుబడి వచ్చింది అధికారులు తూకం వేయగా ఒక్కో గెల 8 నుండి 10 కేజీలు ఉంది, 5 ఎకరాలకు కలిపి 1 కింటా 20 కేజీలు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఇంత దిగుబడి రావడానికి ఉద్యాన వన అధికారులు మరియు ఫీల్డ్ ఆఫీసర్ యుగంధర్ ఎన్నో సార్లు వంటను పరిశీలించి ఏ సమయానికి ఏ మందు వేయాలో సూచించాడని తెలిపారు. అయిజ మండలంలోనే ఆయిల్ ఫామ్ తోట మొదటి వంట దిగుబడి కోయడం ఆనందంగా ఉందని రైలు అన్నారు. ఈ ఆయిల్ ఫామ్ గెలలను అధికారులు భద్రాద్రి కొత్తగూడెం దగ్గర ఉన్న అశ్వరావుపేట ఆయిల్ మిల్లుకు రవాణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బీజేఎంసీలో నీటి సమస్యలు రాకుండా చర్యలు : కమిషనర్ శరత్‌చంద్ర




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 16/ అక్షరం న్యూస్ : తాగు నీటి సమస్యలు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం జలమండలి, మున్సిపల్ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు నీటి విడుదలలో సమయపాలన పాటించాలని, వాటర్ ట్యాంకర్లు, బోర్ వెల్ నిర్వహణపై ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం రవీందర్ రెడ్డి, మునిసిపల్ ఎస్ ఈ శివానంద్, డీజీఎం నారాయణ, డీఈఈ జి. యాదయ్య, మేనేజర్ శ్రీనివాస్, ఏఈఈ రాజకుమార్, టెక్నికల్ ఆఫీసర్ ఎల్లమయ్య, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు, వాటర్ లైన్ మెన్లు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి : శరత్‌చంద్ర




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 16/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకొని సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో సీబీఐటీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కుతో మనకు నచ్చిన నాయకులను ఎన్నుకునే అవకాశాన్ని భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని నూతనంగా ఓటు హక్కు వచ్చిన విద్యార్థులు సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులతో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి కమీషనర్ టి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీఈఈ నర్సింహా, రాజు, మేనేజర్ యోగేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వారే లక్ష్మణ్, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ కో ఆర్డినేటర్ జీఎన్‌ఆర్ ప్రసాద్, మెంబర్స్ కౌశిక్, సుప్రియ, హేమంత్, దిగ్న, నీరజ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## శనిగరం లో బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశం



కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 16(అక్షరం న్యూస్) కోహెడ మండలం శనిగరం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. 500 ఏళ్ల రామ మందిరం స్వప్నం ఆర్టికల్ 370ఎత్తివేయడంతో జమ్మూకాశ్మీర్ లో శాంతి ప్రగతి చంద్రాయన్-2,ఆదిత్య ఎల్1,మంగళయాన్, గగన్ యాన్,లాంటి అంతరిక్ష అద్భుతాలు మహిళలకు 33%శాతం రిజర్వేషన్ కల్పించే చరిత్రాత్మక బిల్లుకు రూపం భారత్ తన శక్తిని చాటేలా అట్టహాసంగా జీ-20 సమావేశాల నిర్వహణ దేశ అభ్యున్నతికి ప్రధాని మోదీతో సాకారం అయిన ప్రతి విజయాన్ని పోలింగ్ బూత్ అధ్యక్షులు వారి కార్యవర్గం ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ కు ఓటువేస్తేనే దేశంలో ప్రధానమంత్రి గా నరేంద్ర మోదీకి ఓటువేసినట్లు అవుతుందని వివరించాలని శనిగరం బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో కార్యకర్తలకు మార్గనిర్దేశం చేసిన బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఇంఛార్జి ఏనుగుల సందీప్, బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, బిజెపి మండల కార్యదర్శి గాజుల వేంకటేశ్వర్లు, ఎంపిటిసి పరిది శక్తికేంద్రం ఇంఛార్జి దావా శేఖర్, బిజెపి మండల కోశాధికారి మోడీ లక్ష్మయ్య, బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు జడగల రాజు, బొమ్మడవేని రాజు, గుంటి తిరుపతి, గాజె చిరంజీవి, సింగిరాల కుమారస్వామి, జేరుపోతుల సంజీవ్, ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సంబరాలు..



హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 16(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆట,పాటలతో అలరించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రధానంగా నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకోవాలన్నారు. సమాజంలో మంచి హొదాను మరియు ఉన్నత విద్య ద్వారా మంచి ఉద్యోగాలు సాధించి భవిష్యత్తును పదిలం చేసుకోవాలన్నారు. అనంతరం జిజ్ఞాస కార్యక్రమంలో గణితంలో రాష్ట్రస్థాయి ప్రశంస పత్రాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికులు జేఏ.రాజిరెడ్డి,డాక్టర్. ఏలూరు కోమల, బుర్ర వెంకటేశ్వర్లు , డాక్టర్ బి. రేణుక, డాక్టర్ బి.పద్మ, కే. రాజ్యలక్ష్మి, యం. జ్యోత్స్న, సుమలత,నవీన్, శ్రీనివాస్, రమేష్,బి. సదానందం లు పాల్గొన్నారు. వీడ్కోలు సమావేశ నిర్వహణ కమిటీ బాధ్యులు వివేకానంద,వంశీ, వెంకటేష్,అస్మిత,కృష్ణవేణి, సౌజన్య మరియు విద్యార్థులకు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి లో చదివిన విద్యార్థికి సివిల్స్ లో 718 వ ర్యాంకు



జ్యోతి నగర్ ఏప్రిల్16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ప్రస్తుత జైపూర్ ఏసిపి గా పని చేస్తున్న ఆరె వెంకటేశ్వర్ కుమారుడు ఆరే విశాల్ సివిల్స్ లో 718 ర్యాంకు సాధించారు. ఎన్టిపిసి సెంట్లు స్కూల్లో విశాల్ ఎల్కేజీ యూకేజీ థర్డ్ క్లాస్ వరకు చదువుకున్నారు. ఆ సమయంలో రామగుండం ఎస్సైగా వెంకటేశ్వర్లు పనిచేశారు. ఎన్టిపిసి రామగుండంలో చదువుకున్న విద్యార్థికి సివిల్స్ ర్యాంకు రావడం పట్ల స్థానికుల్లో హర్షం వ్యక్తం అవుతుంది

## ఒక పత్రిక నా పై అసత్య ఆరోపణలు చేస్తోంది

**అసత్య ఆరోపణలు కోనసాగిగితే పరువు నష్టం దావా వేస్తా డిఎం.హెచ్.ఓ డా.శిరీష**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ ఏప్రిల్.16/ అక్షరం న్యూస్‌బీ గత మూడు రోజుల నుండి ఒక పత్రిక యాజమాన్యం తనపై అసంబద్ధ వార్తలను ప్రచురిస్తూ లేనిపోని ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఘాటుగా విమర్శించారు. తనపై వస్తున్న వార్తలను ఖండిస్తూ భద్రాద్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జె.వి.ఎల్ .శిరీష పత్రిక విముఖంగా ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈసందర్భంగా డిఎం.హెచ్. ఓ మాట్లాడుతూ తనపై పత్రికలలో వస్తున్న ఆరోపణలను పట్టించుకోకుంటే ఇది వారికి ఒక అలవాటుగా మారిందని, ఒక మహిళ ఉద్యోగి అని కూడా చూడకుండా పనికిరాని ఆరోపణలు సమంజసం కాదని, ఇది పునరావృతం ఐతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఆ పత్రిక యజమాన్యంపై, వ్రాసిన వారిపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

## రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి**



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసంలో మంత్రి పోన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి.,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.జిల్లా ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించినట్టు గంభీరావుపేట మండల దమ్మన్నపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ అరుట్ల అంజిరెడ్డి తెలిపారు. ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కబడ్డీ పోటీలను తిలకించిన పొంగులేటి బ్రదర్స్...



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

కూసుమంచి : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని జీళ్ళచెర్వులో పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్ జిల్లాలు స్థాయి కబడ్డీ ముగింపు పోటీలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి బ్రదర్స్ హాజరై తిలకించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని ఫైనల్ మ్యాచ్ లను ప్రారంభించారు.

## సీతారాముల కళ్యాణ మహొత్సవంలో భక్తులు తరలిరావాలి: కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 16/ అక్షరం న్యూస్ :

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ శ్రీరామనవమి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహొత్సవం నిర్వహించడం జరుగుతుందని కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైత్ర మాసం తొమ్మిదో రోజైన నవమి నాడు మధ్యాహ్నం కౌసల్యకు రాముడు జన్మించాడు కాబట్టి ఆరోజునే శ్రీరాముని కళ్యాణం ఆనవైతిగా వస్తుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు. భగవంతుని కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

# శ్రీరామ నవమి వేడుకలకు ముస్తాబైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం







మెదక్ బ్యూరో, నర్సాపూర్, ఏప్రిల్ 16 ( అక్షరం న్యూస్ ): శ్రీరామ నవమి వేడుకలకు మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం సీతారాంపూర్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ముస్తాబు అయింది. దేశంలోనే 25 రామ క్షేత్రాలలో ఒకటి ఈ ఆలయం. 600 ఏళ్ల క్రితం కాకతీయుల కాలంలో నిర్మించిన పురాతనమైన మందిరం మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం సీతారాంపూర్‌లోని శివకేశవుల ఆలయం. ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం ఇక్కడ ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. సీతారాంపూర్ సమీపంలో ఉన్న ఎత్తైన గుట్టకు రామగిరి అని పేరు. సీతారాములు వనవాసం సమయంలో సంచరిస్తూ ఈ రామగిరిపై సేధ తీరిన ఆనవాళ్లు ఉన్నాయన్నది ఇక్కడి వారి విశ్వాసం. అందుకే ఆ గుట్టను రామగిరి అని పిలుస్తుంటారని గ్రామ పెద్దలు తెలిపారు. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయాన్ని స్థానికులు కమిటీగా ఏర్పడి దాతల సహకారంతో ^పునర్నిర్మించారు. ప్రతి ఏడాది సీతారాముల కళ్యాణం సందర్భంగా గ్రామస్థులంతా నిష్ఠతో ఉండి పూజా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు. ప్రతి సంవత్సరం ఇంటికి సున్నం వేసి, బంధువులను సైతం పిలిచి మూడు రోజుల పాటు వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బండ్లు తిరగడం, బోనాలు సమర్పించడం ఇక్కడ ఆనవాయితీ. ఈనెల 17న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం, 18న సామూహిక సత్యనారాయణ వ్రతాలు, 19న శ్రీరామహవనము, శ్రీ చండీ సప్తశతి వాహనము, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### శ్రీరామ నవమి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు:

### ఆలయ ధర్మకర్త ప్రసాద్ శర్మ...

సీతారాంపూర్‌లో శ్రీరామ నవమి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త ప్రసాద్ శర్మ తెలిపారు. ఎంతో పురాతన విశిష్టత కలిగిన ఈ ఆలయాన్ని మా తండ్రి అనంతరామ శర్మ ప్రత్యేక కృషితో కమిటీ సభ్యుల సహకారంతో పునర్నిర్మించామని అన్నారు. ఈ ఆలయం దేశంలోనే 25 రామగిరి క్షేత్రాలుగా పేరుగాంచిన క్షేత్రాలలో ఒక్కటి. ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం ఎంతో ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం, గురువారం సామూహిక సత్యనారాయణవ్రతాలు, శుక్రవారం శ్రీరామహవనము, శ్రీ చండీ సప్తశతి వాహనము, పూర్ణాహుతి కార్యక్రమాలు మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మకర్త ప్రసాద్ శర్మ తెలిపారు.

# దూసుకుపోతున్న సంయుక్త మీనన్

### వరుసగా పలు చిత్రాల్లో ఆఫర్లు

తెలుగులో వరసగా విజయాలు ఈమధ్యకాలంలో సాధించిన నటి ఎవరైనా వున్నారు అంటే ఆమె ఒక్క సంయుక్త మీనన్. అని చెప్పొచ్చు. మలయాళ భామ అయిన ఈమె తెలుగులో 'భీమ్లా నాయక్' తో ఆరంగేట్రం చేసిన దగ్గర నుండి వరసగా విజయాలు సాధించింది సంయుక్త. తరువాత 'బింబిసార' ఇంకో పెద్ద విజయం, ఆ తరువాత ఏకంగా తమిళ స్టార్ ధనుష్ పక్కన 'సర్' సినిమాలో చేసింది. ఇది తెలుగు, తమిళంలో విజయం సాధించింది. దీని తరువాత 'విరూపాక్ష' సినిమాలో చేసి ఆ సినిమాతో ఇంకో పెద్ద విజయం నమోదు చేసుకుంది సంయుక్త. ఇప్పుడు ఇంకో పెద్ద తెలుగు ప్రాజెక్ట్ 'స్వయంభు' చేస్తోంది, ఇందులో నిఖిల్ సిద్దార్థ కథానాయకుడు. ఈ సినిమా కోసమని సంయుక్త గుర్రం స్వారీ కూడా నేర్చుకుంది. 'స్వయంభు' అన్ని భాషల్లో విడుదల చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇదిలా ఉంటే ఇంకో తెలుగు సినిమా శర్వానంద్ పక్కన కూడా ఇంకో ప్రాజెక్ట్ చేస్తోంది. ఇలా మంచి ప్రాజెక్టులతో వరసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్న సంయుక్తకి ఇప్పుడు ఇంకో పెద్ద ఆఫర్ వచ్చిందని సమాచారం. అది దక్షిణాదిలో కాదు, ఏకంగా





బాలీవుడ్ నుండి వచ్చిందని సమాచారం. హిందీలో ఓ ఆసక్తికరమైన ప్రాజెక్ట్ కోసం సంయుక్త ని ఎంపిక చేసారని ఒక టాక్ నడుస్తోంది. ఇందులో ఆమె పాత్ర చాలా బాగుంటుంది అని, అందుకనే ఆమెని ముంబై పిలిపించారని, ఆమె ఈ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళ్లిందని తెలుస్తోంది. విమానాశ్రయంలో సంయుక్త వెళుతున్న ఫోటోస్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. కేవలం ఆ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళుతోందని, త్వరలోనే ఆ సినిమా వివరాలు సంయుక్త ప్రకటించ వచ్చని తెలుస్తోంది. ఈ హిందీ సినిమా ఖరారైతే ఇటు దక్షిణాదిలో కొనసాగిస్తున్న విజయపరంపరని ఇప్పుడు అటు హిందీలో కూడా సంయుక్త కొనసాగిస్తుందని చెపుతున్నారు.

# నితిన్ రాబిన్‌హుడ్ గ్లింప్స్



ఏప్రిల్ 16 ( అక్షరం న్యూస్ ):

భీష్మ తర్వాత టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ కుడుముల, నితిన్ కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని తెలిసిందే. ఈ మూవీ టైటిల్‌ను ప్రకటిస్తూ రాబిన్‌హుడ్ గ్లింప్స్ వీడియోను కూడా షేర్ చేయగా.. నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్ కోసం మొదట రష్మిక మందన్నా పేరు తెరపైకి రాగా.. ఆ తర్వాత శ్రీలీల పేరు బయటకు వచ్చింది. తాజాగా మరో భామ పేరు నెట్టింట చక్కర్లు కొడుతోంది. రాబిన్‌హుడ్‌లో రాశీఖన్నాను కీ రోల్ కోసం తీసుకున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే శ్రీనివాస కళ్యాణం తర్వాత నితిన్, రాశీఖన్నా కాంబోలో వస్తున్న రెండో సినిమా కానుంది. మరి శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుందా..? లేదంటే రాశీఖన్నానే హీరోయిన్‌గా కొనసాగుతుందా.. అనేది తెలియాలి. డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచె÷–లలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ సాగుతున్న గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది.

# ఎన్నికల తరవాత అఖండ-2

### దర్శకుడు బోయపాటి వెల్లడి




ఏప్రిల్ 16 ( అక్షరం న్యూస్ ):

బాలకృష్ణ బోయపాటి శ్రీనుకాంబినేషన్ కు ఉన్న క్రేజ్ వేరు. వీరిద్దరి కలయికలో వచ్చిన మాస్ మసాలా కంటెంట్ 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. ఆ కాంబోలో సినిమా అంటే బాలయ్య అభిమానులకు పెద్ద పండగే! 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బి÷–గగెస్ట్ హిట్ జాబితాలో చేరింది. ఇప్పుడు వీరిద్దరి నెక్ట్స్ ప్రాజెక్ట్ మీద ఆసక్తి నెలకొంది. ఇప్పటికే 'అఖండ–2' కూడా ఉంటుందని బోయపాటి చెప్పారు. తాజాగా ఈ చిత్రంపై ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ఎన్నికల హడావిడి నడుస్తోంది. ఇవి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని అన్నారు. ఈ చిత్రం స్క్రిప్ట్ వర్క్ మొదలైనట్లు బోయపాటి సన్నిహితుల ద్వారా సమాచారం. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చూస్తున్నారు. శరవేగంగా దీని షూటింగ్ జరుగుతోంది. ఇటీవల ఫస్ట్ లుక్ గ్లింప్స్.ను విడుదల చేయగా సూపర్ టాక్ వచ్చింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనిపించనున్నారు.

# వరుస సినిమాలతో విక్రమ్ బిజీ



ఏప్రిల్ 16 ( అక్షరం న్యూస్ ):

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు విక్రమ్ . ఈ విలక్షణ నటుడు ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే తంగలాన్ ధ్రువ నక్షత్రం సినిమాల్లో నటిస్తున్న విక్రమ్.. ఈ రెండు సినిమాలు సెట్స్‌పై ఉండగానే మరో సినిమాకు కూడా పచ్చజెండా ఊపేశాడని తెలిసిందే. ఈ చిత్రానికి చిన్నా ఫేం ఎస్‌యూ అరుణ్‌కుమార్ అఠతాజీజీని 62 దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా ఏప్రిల్ 17న విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా వరుస అప్‌డేట్స్ రెడీ అవుతున్నాయి. తాజా టాక్ ప్రకారం చియాన్ 62కు సంబంధించి ఓ మాస్ ప్రోమో వీడియోను ఇటీవలే షూట్ చేశారట. రేపు ప్రోమో వీడియో/టైటిల్ ప్రకటన ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తంగలాన్ పోస్టర్‌తోపాటు రిలీజ్ అనౌన్స్‌మెంట్ ఉండబోతుందని తెలుస్తోంది. మరి ఈ క్రేజీ అప్‌డేట్స్ పై క్లారిటీ రావాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే. 62లో కోలీవుడ్ నటి దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన లుక్ ఒకటి ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. చియాన్ 62లో పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పా రంజిత్ దర్శకత్వంలో అడ్వెంచరస్ హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న తంగలాన్ గ్లింప్స్‌తోపాటు ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ కలిగించడమే కాకుండా అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు.విక్రమ్ మరోవైపు గౌతమ్ వాసు దేవ్ మీనన్ డైరెక్షన్‌లో ధ్రువ నక్షత్రం: యుద్ధ కాండం లో నటిస్తున్నాడు. ఈ మూవీలో పెళ్లి చూపులు ఫేం రీతూవర్మ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.

# శ్రీరామనవమి సర్వ శ్రేయస్కరం

**ఊరూరా ఏటా కళ్యాణోత్సవాలు**

భద్రాచలం,ఏప్రిల్16(అక్షరం న్యూస్ ):

శ్రీరామనవమి పండుగ రోజే సీతారామ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భద్రాచలంలో ప్రత్యేకంగా కళ్యాణం జరగడం ఆనవాయితీగా వస్తోంది. కడప జిల్లా ఒంటిమిట్ట, రామతీర్థంలో కూడా కళ్యాణాలు జరుగబోతున్నాయి. శ్రీరామనవమి తొమ్మిది రోజుల పండుగగా కొందరు జరుపుకొంటారు. కొంతమంది పాడ్యమి నుంచి శ్రీరామనవమి వరకూ మరికొంతమంది శ్రీరామనవమి నుంచి వరుసగా తొమ్మిది రోజులు జరపటం కూడా కనిపిస్తుంది. నవమి ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రబద్ధంగా జరిపించి ఎంతో వైభవంగా అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను పట్టణాలు, నగరాలలో, పల్లెల్లో కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. విధితో నిర్వహించుకోడానికి ముందుగా సీతారామ లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల విగ్రహాలను కానీ పటాన్ని కానీ పెట్టి పూజ చేయాలి. కొంతమంది హనుమత్ సమేతుడుగా సీతామాతతో ఉన్న శ్రీరామచంద్రమూర్తిని పూజిస్తుంటారు. పూజా ప్రదేశంలో పసుపు రాసిన పీట వేసి దాని మీద ముగ్గుదిద్ది, కుంకుమతో అలంకరించి ఆ పీట మధ్య భాగంలో చందనంతో అష్టదళ పద్మాన్ని వేయాలి. దానిమీద ఒక నూతన వస్త్రాన్ని పరిచి ఆ వస్త్రం మీద బియ్యం నలుచదరంగా ఉండేలాగా అంగుళం మందంలో పోయాలి. ఆ బియ్యం మధ్యలో ఒక కలశాన్ని పెట్టి దాని మీద కొబ్బరికాయను, ఆ కొబ్బరికాయకు ఎర్రటి వస్త్రాన్ని కిరీటంలో అమర్చాలి. కలశానికి పసుపు, కుంకుమ, చందనంతో చుట్టూ పెట్టి అలంకరించాలి. ఆ కలశంలో మామిడి ఆకులు వేయాలి. కలశానికి గంధంతోనూ, పూలు, అక్షతలతోనూ పూజ చేసి కలశం చుట్టూ అష్టదిక్పాలకులను, నవగ్రహాలను, అధిదేవత, ప్రత్యధి దేవత సహితంగా ఆవాహన చేసి మండపారాధన చేయాలి. ఈ పూజా మండపం అందంగా అలంకారంగా ఉండేందుకు ఎవరికి వారు తమ శక్తిని అనుసరించి అరటి పిలకలు, మామిడాకులు, లేత చెరకుగడలు అలంకరిస్తుంటారు. పూజా సమయంలో రామ అష్టోత్తర శతనామావళి, సీతా అష్టోత్తర శతనామావళి, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి చదువుతూ తులసీ, మారేడు, తమలపాకులతో పూజ చేయాలి. తులసీతో శ్రీరాముడిని, మారేడుతో సీతాదేవిని, తమలపాకులతో ఆంజనేయుడిని పూజించడం శ్రేయస్కరం. శ్రీసూక్తం, పురుషసూక్తం, విష్ణు సహస్రనామాలు పఠించాలి. నైవేద్యంగా చక్కెర పొంగలి, పానకం, వడపప్పు, మామిడిపళ్లు పెట్టి ఆనంద కర్పూర నీరాజనాన్ని సమర్పించాలి.

# పర్ణశాల రాముడి వనవాస క్షేత్రం

**ఆనాటి ఆనవాళ్లపై ప్రజల్లో నమ్మకం**

భద్రాచలం,ఏప్రిల్16అక్షరం న్యూస్ ): )

వనవాసకాలంలో రాములవారు సీతా, లక్ష్మణులతో కలిసి భద్రాద్రిలో నివాసమున్న పవిత్రనేల అని భక్తుల నమ్మిక. పర్ణశాల నుంచే అమ్మవారిని రావణాసురుడు అపహరించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఆనవాళ్లూ ఉన్నాయి. రాముడు సీతసమేతుడై పర్ణశాలలో నివాసమున్న విషయం తెలుసుకొని రావణుడు ఇక్కడి నుంచే అమ్మవారు సీతను అపహరించారని రామాయణం చెబుతోంది. అనంతరం రాముల వారు సీత అన్వేషణకు బయలుదేరుతారు. రావణవధ అనంతరం అక్కడకు విచ్చేస్తానని భద్రునికి వరమిస్తాడు. కొంత కాలానికి రావణ వధ జరగడం, శ్రీరామ పట్టాభిషేకం వెంట వెంటనే జరిగిపోతాయి. భద్ర మహర్షి శ్రీరామ దర్శనం కోసం తపస్సు చేస్తాడు. భక్తుని తపస్సును గమనించిన వైకంఠరాముడు యావత్ వైకుంఠమే కదిలివచ్చిన రీతిలో భద్రుడికి ప్రత్యక్షయ్యాడు. తాను కొండగా వుంటానని తనపై స్వామివారు అధిష్టించాలని భద్రుడు కోరుకుంటాడు. భక్తుని కోరిక ప్రకారమే భద్రగిరిపై సీతాసమేతంగా స్వామి వెలిశారు. ఆ తరవాత భద్రాద్రిగా, భద్రాచలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. గోల్కొండ రాజ్యంలో పాల్వంచ పరగణాకు కంచెర్ల గోపన్న తహశీల్దారుగా పనిచేస్తున్న సమయంలో పరమ రామభక్తుడైన గోపన్న భద్రగిరిపై వున్న శ్రీరామచంద్రప్రభువుకు ఆలయ నిర్మాణం చేయాలని తలుస్తాడు. ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఆలయనిర్మాణానికి వినియోగిస్తాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పాలకుడు తానీషా అతన్ని బందీఖానాలో బందిస్తాడు. తానీషాకు రామ, లక్ష్మణులే మారువేషాల్లో వచ్చి స్వయంగా గోపన్న చెల్లించాల్సిన ధనం చెల్లించి అతన్ని విడిపించినట్టు పురాణ కథనాలు వెల్లడిస్తున్నాయి. చెరసాలనుంచి విడుదలైన గోపన్న తన జీవితాన్ని శ్రీరాముని సన్నిధిలోనే గడిపి భక్త రామదాసుగా చరిత్రలో నిలిచిపోయారు. శ్రీరాముడిపై ఆయన అనేక కీర్తనలను రాశారు. తానీషా కూడా రాముడు గొప్పతనాన్ని గుర్తించి ఆనాటి నుంచి రామకళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పంపాడని చరిత్ర చెబుతోంది. ఆదే ఇప్పుడు ఆనవాయితీగా వస్తోంది. అంగరంగవైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు.

# సకల ధర్మసారం రామాయణం

- **వేల ఏండ్లుగా చెక్కుచెదరని విశ్వాసం**

భద్రాచలం,ఏప్రిల్16 అక్షరం న్యూస్ ):

రామాయణ ప్రారంభంలో వాల్మీకి మహర్షి దగ్గరకు నారద మహర్షి వచ్చినప్పుడు వాల్మీకి నారదుడి ముందు తన మనస్సులోని సందేహాలను ఉంచాడు. సకల సద్గుణ సంపన్నుడు అయిన వారు ఎవరున్నారని ప్రశ్నించారట. అందుకు రాముడి గురించి చెప్పడంతో వాల్మీకి దానిని కావ్యంగా మలిచారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ తొణకనివాడు, లౌకిక అలౌకిక ధర్మాలను బాగా తెలిసినవాడు, శరణాగతవత్సలుడు, ఎలాంటి క్లిష్టపరిస్థితులలోనూ ఆడితప్పనివాడు, నిశ్చలమైన సంకల్పం కలవాడు, సదాచారసంపన్నుడు, సకల ప్రాణులకు హితాన్ని కలిగించేవాడు, సకల శాస్త్ర కుశలుడు, సర్వ కార్యదురంధరుడు, తన దర్శనంతో అందరినీ సంతోషింపచేసేవాడు, ధ్ధైర్యశాలి, అరిషడ్వర్గాలను జయించినవాడు, చక్కని రూపలావణ్యాలతో శోభిల్లేవాడు, ఎవరిపైనా అసూయ లేనివాడు, రణరంగంలో కోపిస్తే దేవాసురులను సైతం భయకంపితులను చేసేవాడు అయిన మహాపురుషుడు ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి తన మనసులోని సందేహాన్ని నారదుడి ముందుంచాడు. అప్పుడు ఆ నార దుడు అలాంటి ఉత్తమ గుణాలన్నీ ఒక్కరిలోనే ఉండటం చాలా కష్టం. అయినా అలాంటి విశిష్ట గుణాలన్నీ ఉన్న ఉత్తమ పురుషుడొకడు ఉన్నాడు. ఆయనే శ్రీరామచంద్రుడు అని నారదుడు వివరించాడు. ఈ నారద వాల్మీకి సంభాషణలో శ్రీరామచంద్రుడు ఎంతటి ధర్మాత్ముడో, సద్గుణ సంపన్నుడో అవగతమవుతుంది. అలాంటి సద్గుణాలనిధిలాంటి రామచరితాన్ని చదివినవారికి, తెలుసుకొన్నవారికి ఆ గుణాలు అబ్బుతాయన్న ఆలోచనతోనే సకల ధర్మశాస్త్రనిధి అయిన రామాయణాన్ని, ధర్మాలన్నీ మూర్తీభవించిన శ్రీరామచంద్రుడిని గురించి తెలుసు కోమంటున్నారు మన పెద్దలు. రామాయణ మహాకావ్యంలో రామకథ, సీతా చరిత్రం, రావణ వధ వర్ణితమైనట్లు పైపైకి కనిపిస్తుంది కానీ లోతుగా పరిశీలిస్తే మానవాళికి పనికివచ్చే ఎన్నెన్నో జీవన మార్గదర్శక సూత్రాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడు,సీతాదేవి లోకాలకు ఆదర్శలే కాదూ ఆరాధ్య దేవతలు కూడా. రామాయ ణంలో రాముడి ప్రతి కదలికలోనూ ధర్మం, మిత్రధర్మం, భాతృధర్మం, భర్తృధర్మం, శిష్యధర్మం, శత్రుధర్మం ఇలాంటి ధర్మాలన్నీ కనిపిస్తాయి.

# భద్రాద్రిలో నేడు సీతారామ కళ్యాణం

- **ముస్తాబైన మిథిలా స్టేడియం**
- **భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**
- **భక్తుల రాకమేరకు సౌకర్యాల కల్పన**



భద్రాచలం,ఏప్రిల్16 అక్షరం న్యూస్ ):

శ్రీరామనవమికి భద్రాచలం ముస్తాబైంది. సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధమైంది. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రామాలయం ఉత్తర ద్వారం వద్ద ఈ ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా మొదలయ్యింది. బుధవారం జరుగనున్న సీతారాముల కల్యాణం కోసం మిథిలా స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి కల్యాణాన్ని తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఏటా భక్తులు వేలాదిగా తరలివస్తారు. భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్నిరకాల సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేసారు. ఆలయానికి రంగులు, విద్యుత్ వెలుగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయ పంచవటిలో ఉన్న సీతారాములు, లక్ష్మణ, రావణాసురుడు విగ్రహాలకు రంగులు వేశారు. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరగనుంది. భద్రాచలం ప్రాంతానికి చెందిన రామాయణ గాథ ఎంతో విశిష్టమైంది. భద్రాచల రాముడిని భోగా రాముడని, దుమ్ముగూడెం రాముడిని ఆత్మ రాముడని, పర్ణశాల రాముడిని శ్లోక రాముడిగా రామాయణంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. అయితే పర్ణశాల పుణ్యక్షేత్రంలో సీతారాముల వారు 14 ఏళ్లు అజ్ఞాతవాసం చేశారనే ఉద్దేశంతో భక్తులు ఈ ప్రాంతాన్ని చూసేందుకు ఆసక్తి చూపుతారు. గోదావరి నదీ తీరాన పర్ణశాల వద్ద పంచవటి, నారచీరల ప్రాంతం పర్ణశాల చరిత్రకు సేజీవ సాక్షులుగా మిగిలాయి. ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రం సీతారాముల కల్యాణానికి ఎంతో సుందరంగా ముస్తాబైంది. భద్రాచలం రామయ్యను దర్శించుకున్న ప్రతి భక్తుడు పర్ణశాల రామయ్యను దర్శించుకొని పరవశించిపోతుంటారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రసాద పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. శ్రీరామ నవమి రోజు సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లతోపాటు చలువ పందిళ్లు వేశారు. స్వామివారి కల్యాణ వేడుకలు వీక్షించేందుకు మొత్తం 24 సెక్టార్లు ఏర్పాటు చేశారు. ప్రతి సెక్టార్‌లో ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేశారు.

# రామో విగ్రహవాన్ ధర్మః

**ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు.**



అయోధ్య,ఏప్రిల్16 అక్షరం న్యూస్ ):

రామో విగ్రహవాన్ ధర్మః అంటారు. అంటే మూర్తీభవించిన ధర్మ స్వరూపుడు శ్రీరామచంద్రుడు. ఈ గడ్డమీద రాముడుమానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిని మహానుభావుడు అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయం అని చెప్పుకుంటారు. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించి, నడయాడిఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామ అవతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది. వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. రామాయణం లోకాలలో పర్వతాలు, నదులు ఉన్నంత కాలం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆది కవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమసా నదీ తీరానికి

స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷–థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహార్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహార్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిథిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు.

# రామరాజ్యం సుభిక్షంగా సాగింది

**ధర్మాచారణలో రాముడే ముందున్నారు**

**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి**

హైదరాబాద్,ఏప్రిల్16అక్షరం న్యూస్ ): )

శ్రీరామచంద్రుడిలోని ఆదర్శ గుణగణాలు నేటికి చెప్పుకుంటున్నా మంటే రామాయణం గొప్పతనం అది. వాల్మీకి తాను చూసిన రాముడి చరిత్రను కళ్లకు కట్టినట్లుగా రామయయంణం ద్వారా మనకు తెలియ చేశారు. రాముడు ధర్మాన్ని ఆచరించాడు కనుక రామాయణం అయ్యింది. రాముడు లాంటి రాజు, భర్త,సీతలాంటి బార్య అంటే ఇలా ఉండాలని కోరుకోవడం రామాయణ ఘనత మాత్రమేనని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అభిప్రాయపడ్డారు. రామాయణంలో రాముడి గుణగణాలు ఆదినుంచి చివరదాకా మనకు కనిపిస్తూనే ఉంటాయి. వనవాసానికి వెళ్లిన అన్న రామచంద్రుడిని వెతుక్కుంటూ భరతుడు వచ్చినప్పుడు ఆ అన్నకు, తమ్ముడికి నడుమ జరిగిన కుశల ప్రశ్నలలోనే శ్రీరాముడి ఆదర్శ గుణగణాలన్నీ కనిపిస్తాయి. ఒక వ్యక్తి బిడ్డగా తల్లిదండ్రులకు, శిష్యుడిగా గురువుకు, పాలకుడిగా ప్రజలకు లేదా ఉద్యోగస్థుడిగా ఉన్నతాధికారులకు ఎలా సేవలు చేయాలి, తన కర్తవ్యాలను ఎలా నిర్వర్తించాలి అనే విషయాలన్నీ ఈ సంభాషణలో కనిపిస్తాయని స్వామివారు అన్నారు. బిడ్డ తండ్రికి చక్కగా సేవలు చేయాలి. ఆ బిడ్డే రాజైతే అధిక శాస్త్రపరిజ్ఞానం కలిగిన వారు చెప్పిన కర్తవ్యబోధలను ఆచరిస్తుండాలి. శాస్త్రవిధి తెలిసిన పురోహితుడితో ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ యజ్ఞయాగాలు, హోమాలు చేయాలో అక్కడ వాటన్నిటినీ చేయిస్తుండాలి. దేవతలను, తల్లిదండ్రులను, గురువులను, వృద్ధులను, పండితులను, వైద్యులను గౌరవిస్తుండాలి. కేవలం తానొక్కడే ఆలోచించడం కానీ, లేదా తన ఆలోచనను బహిరంగంగా చిన్నాపెద్దా అందరిముందు ఉంచటం కానీ చేయకూడదు. ఎందుకంటే కేవలం ఒక్కడే ఆలోచించి నిర్ణయం తీసుకొన్నా ఆ నిర్ణయం సరిగా ఉండకపోవచ్చు. కనిపించిన వారందరితోనూ తన మనసులోని మాటను చెప్పి అందరితోనూ ఆలోచన చేసినా ఆ విషయాలు అందరికీ తెలిసిపోయి రహస్యం అని లేకుండా పోయే ప్రమాదం వస్తుంది. అందుకే ప్రతి వ్యక్తీ తెలివైన ఆంతరంగికులు కొద్దిమందితో మాత్రమే మంత్రాలోచన చేసి నిర్ణయాలు తీసుకొంటుండాలి. సకాలంలో చేసిన ప్రయత్నం కొద్దిపాటి శ్రమతోనే ఫలిస్తుంది. అందుకే నిర్ణయాలు చురుగ్గా తీసుకొంటుండాలి. ఉపాయం చేతకానీ, ఊహ చేతకానీ మంత్రులు చేసే ఆలోచనలు శత్రువులదాకా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

## ఉత్తర తెలంగాణ ఎడారి అయితే చూస్తూ ఉండలేకపోయాం

**- బాబ్లీ కేసులో బిలోలి సెషన్ కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే విజయరమణరావు**



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** తెలంగాణ ప్రాంత రైతుల భూముల ఎడారిగా మారుతుంటే చూస్తూ ఉండలేక ఆనాడు టీడీపీ ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టడం జరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు మంగళవారం మహారాష్ట్రలోని బిలోలి సేషన్ కోర్టులో బాబ్లీ కేసు విషయంపై విచారణకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ మాజీ ఎమ్మెల్యేలు హన్మంతు షిండే కె ఎస్ రత్నం హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మహారాష్ట్రలోని వివాదాస్పద బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నా చేసేందుకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత చంద్రబాబుతో పాటు మరో 14 మంది ఆందోళనలో పాల్గొనడం జరిగిందని అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం తమపై లాఠీ జార్జి చేయడంతో పాటు నాన్ బెయిలబుల్ కేసులు పెట్టిందని అన్నారు బాబ్లీ ప్రాజెక్ట తెలంగాణకు వర ప్రదాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండా బాబ్లీపై నిర్మిస్తున్నా అక్రమ ప్రాజెక్టులకు నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టడం జరిగిందని అన్నారు ఆనాడు అక్రమంగా లాఠీఛార్జ్ చేసి తీవ్రంగా గాయ పరిచారని శ్రీరాంసాగర్ పైన ఆధారపడి ఉన్న లోయర్ మానేర్ డ్యాం మిడ్ మానేర్ ప్రాజెక్టులకు నీరు రాకుండా అప్పటిసమైక్య పాలకులు అడ్డుపడ్డారని అన్నారు తమకు న్యాయస్థానాల మీద గౌరవం ఉందని. నేడు బిలోలి సెషన్ కోర్టుకు హాజరు కావడం జరిగిందని అన్నారు

## శ్రీరాముడు అందరి వాడు...

**- హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం..."**
**- శ్రీ రామనవమి శుభాకాంక్షలు..**
**- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్.**
**- బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు తాజామాజీ సర్పంచ్**



**మెదక్ బ్యూరో, తూప్రాన్, ఏప్రిల్ 16(అక్షరం న్యూస్ ):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ గారు ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు... " హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం.. " శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు అని.. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు.. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మసంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారని స్పష్టం చేశారు. శ్రీరాముని అనుగ్రహముతో అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని...ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందం తో పాడి పంటలతో వర్ధిల్లాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నానాని అన్నారు.. శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని.. ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## ఇంటింటి ప్రచారం చేసిన బిజెపి నాయకులు..



**మెదక్ బ్యూరో, పెద్ద శంకరంపేట, ఏప్రిల్ 16( అక్షరం న్యూస్):** పెద్ద శంకరంపేట్. మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పార్టీలు గెలిపించాలని కోరుతూ మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో మంగళవారం మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరిస్తున్నారు.. మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ ఎర్ర శ్రీహరి.. గుడాల కృష్ణ అనిల్ సుబాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజమల్లు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లికి చెందిన గొల్లపల్లి రాజమల్లును తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఈ సంఘ కార్యకలాపాలు నిర్వహించే ఆలోచనతోనే రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణ సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సేవా సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అనుచరుడైన రాజమల్లు సంఘ సమస్యల పరిష్కారంతోపాటు, పటిష్టత కోసం చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో నాయి బ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి తమ సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహాయ, సహకారాలతో నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తూతూ మంత్రంగానే సిసిరోడ్లు

**- పట్టించుకోని జిల్లా అధికారులు**



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి16(అక్షరం న్యూస్):** గంగారం మండలం లోని వివిధ గ్రామాల్లో ఇటివల ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు ఆదిలోనే కనబడక పోవడం తో రైతులు భయాందోళనకు గురవుతున్నారు అధికారులు మాత్రం మాకేమీ భయం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు కనీసం సిసిరోడ్లు ప్రారంభోత్సవానికి రైతులకు పత్రికా విలేకరులకు సమాచారం లేకుండానే తూతూ మంత్రంగా సిసిరోడ్లన్ని పారంభించి పేరుకు ప్రారంభం చేశామని చేతులు దులుపుకుంటున్నారు సిమెంట్ దస్టు లోకాలు ఇసుక నీళ్ళు పట్టక రోడ్లు పగిలి పోతున్నాయి పంచాయతీ అధికారులను ప్రశ్నిస్తే మాకు ఏమి తెలియదు అంతా జిల్లా అధికారులదే నడుస్తుంది వాళ్ళనే అడగండి అని వ్యవహరిస్తున్నారు రైతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో పడుతూ ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

# లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన సీపీ

**- నామినేషన్ల ప్రక్రియకు మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు**
**- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు మూడు అంచెలా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేపట్టామన్నారు. ఈరోజు రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ , పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నామినేషన్స్ ప్రక్రియలో చేయవలసిన భద్రత ఏర్పాట్లను, ఎంట్రెన్స్, ఎగ్జిట్ దారులు, పార్కింగ్ ఏర్పాటు, మీడియా పాయింట్ ఏర్పాట్లలను పరిశీలించారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని దానికోసం సెంట్రల్ ఫోర్స్, అర్మడ్ మరియు సివిల్ ఫోర్స్ తో మూడు అంచెలా భద్రత ఏర్పాటు చేయడం జరిగింది అని సీపీ గారు తెలిపారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు, పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యాక్రమం లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి,ఎస్ఐ లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులు మే 15లోగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- 25 శాతం నిధులు ముందస్తుగా మంజూరు**
**- అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మండల సమాఖ్య సంఘాలు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -16 అక్షరం న్యూస్:** పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలను అమ్మ ఆదర్శ కమిటీలు త్వరితగతిన రూపొందించి పనులను మే 15లోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మండల సమాఖ్య సంఘాలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 516 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామని, వీటిలో ఇప్పటి వరకు 182 పాఠశాలల్లో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు మాత్రమే సిద్ధం చేశారని,చేపట్టాల్సిన పనులు గుర్తించి వెంటనే వాటి ప్రతిపాదనలు రూపొందించా లని కలెక్టర్ అన్నారు.

పాఠశాల అభివృద్ధి పనుల గ్రౌండింగ్ పై సైతం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాలల అభివృద్ధి కోసం రూపొందించిన ప్రతిపాదన లో 25 శాతం నిధులు ముందస్తు గా అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని వినియోగించుకొని పనులు వెంటనే గ్రౌండ్ చేయాలని, పనులు రికార్డ్ చేసిన వారం రోజులలో బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేశామని , నిధులకు ఎటువంటి ఇబ్బంది లేనందున పాఠశాల అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన ఎలక్ట్రికల్ వస్తువులు, ఇతర చిన్న, చిన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, వాటికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల వద్ద 25 వేల రూపాయల ఎమర్జెన్సీ ఫండ్ ఉంటుందని, వీటిని అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుల తీర్మానంచే వినియోగించుకోవచ్చని, ఎటువంటి ప్రతిపాదనలు, రికార్డులు అవసరం లేదని అన్నారు.

25 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చు పనులను స్థానిక ఎంపిడిఓ, లక్షకు పైగా ఖర్చుతో కూడుకున్న పనులను జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు.

ప్రతి మండలంలో ఉన్న మండల సమాఖ్య సంఘం ఆ మండల పరిధిలో ఉన్న పాఠశాలల అభివృద్ధి పనులపై రివ్యూ నిర్వహించాలని, ప్రతి పాఠశాలలో రూపొందించిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను స్క్రూటినీ చేయాలని, పనుల ప్రతిపాదనలను ఫైనల్ చేసిన తర్వాత 25 శాతం నిధులు ముందస్తుగా మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామని, పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా, తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత అమ్మ ఆదర్శ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి ప్రతిపాదనలు రూపొందించి మే 15 నాటికి పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

మహిళా సంఘాలు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పాఠశాల అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని, మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌళిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠ్యాంశాలు బోధిస్తున్నా మని, పేరెంట్ టీచర్స్ మీటింగ్, విద్యార్థులను క్రీడలలో, చదువులో ప్రోత్సహించడం, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, టిఎల్ఎం ద్వారా విద్యా బోధన వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రైవేటు పాఠశాల కంటే నైపుణ్యం అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని, ప్రభుత్వం కూడా ప్రైవేట్ కు దీటుగా వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను పంపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన మార్పులపై ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్,
జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, డిఆర్డిఓ రవీందర్, ఈ. ఈ. పి.ఆర్., జిల్లా మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ సరస్వతి, మండల సమాఖ్య సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఓటరు పాల్గొనాలి

**ప్రతి ఒక్కరం ఓటేద్దాం: పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -16 అక్షరం న్యూస్:** లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ నిర్వహించిన పలు స్వీప్ కార్యక్రమాలలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య పాల్గొన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీ, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలలో నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి సహాయరిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ,లి ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా పోలింగ్ లో పాల్గొనాలని, ప్రజలను చైతన్య పరిచేందుకు ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన ఓటు హక్కుతో మన పాలకులకు ఎన్నుకోవడం జరుగుతుందని, మే13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.లిబసంత్ నగర్ లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలోలి స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళకారులు ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లికాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోలి ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సి.డి.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్..!

**-గ్యారంటీల అమలులో కాంగ్రెస్ చతికిలపడింది...!-**
**-కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టడం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ తంటాలు..!**
**-కరీంనగర్ పార్లమెంటును అభివృద్ధి చేసింది బండి సంజయ్**
**-12 వేల కోట్లతో కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి.!**
**-బీజేపీ సీనియర్ నాయకులు, హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు.**



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 16(అక్షరం న్యూస్ ):** కరీంనగర్ పార్లమెంటును అభివృద్ధి చేసింది బండి సంజయ్ కుమార్ అని మంగళవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు, హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు దేశంలో నరేంద్ర మోడీ పై అవకాలు, చవాకులు పేల్చుతున్నారని, వారిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని తెలిపారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ చతికిలపడిందని, అమలుకానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు..ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి దీక్ష చేయడంతో కాంగ్రెస్ పార్టీ మైండ్ బ్లాక్ అయి, మతి భ్రమించి మాట్లాడుతున్నరన్నారు.అట్లానే కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్లమెంటు పరిధిలో ఏమి అభివృద్ధి చేశారో,చెప్పమని, అడుగుతున్న వారికి సమాధానం చెప్పుతున్నామని తెలియజేస్తూ కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి కోసం రూ. 12 వేల కోట్ల రూపాయలు తీసుకోచ్చారని గుర్తు చేశారు.కరోన విపత్కర పరిస్థితుల్లో రూ. 50 లక్షలతో సహాయక చర్యలు చేపట్టి కరోనతో తల్లిదండ్రులు మరణించడంతో అనాథలైన పిల్లల కోసం రూ. 1.367 కోట్లు, ఫ్రంట్ లైన్ వారియర్స్ కోసం రూ. 5 కోట్లు ఖర్చు చేసి రోగులను, వారి కుటుంబాన్ని ఆదుకున్నారని, తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వంతెనల నిర్మాణం కోసం రూ. 1870 కోట్లు మంజూరి చేయించి, వంతెనల నిర్మాణం చేశారని చెప్పారు. గ్రామా,గ్రామాన రోడ్ల విస్తరణ కోసం 32 రోడ్డు పనులు, 191.49 కిలోమీటర్లు, రూ. 120.9 కోట్లు ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన ద్వారా గ్రామాల రోడ్లను అభివృద్ధి చేసిన ఘనత బండి సంజయ్ కుమార్ అని తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో రైలు మార్గం ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ వ్యవస్థ అని గమనించి, రైల్వే కేంద్ర మంత్రి అశ్వీన్ వైష్ణవ్ ని కలిసి కరీంనగర్ రైల్వే అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసి, కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు రూ. 51.80 కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని తెలిపారు. అలాగే కరీంనగర్,ఉప్పల్, గంగాధర రైల్వే స్టేషన్లో గూడ్స్ షెడ్ నిర్మాణం చేశారు. బల్లార్షా – ఖాజీపేట మూడవ రైల్వే స్టేషన్ నిర్మాణం చేశారు. మనోహరాబాద్– కొత్తపల్లి నూతన రైల్వే లైన్ ఇలా అభివృద్ధికి తోడ్పడుతూ నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని చెప్పారు.కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వివిధ ప్రాంతాలకు కనెక్టివిటీ రోడ్డు మెరుగు పరచడానికి బండి సంజయ్ కుమార్ కృషి చేశారని రోడ్ల కోసం (సిఐఆర్ఎఫ్) నిధులు మంజూరు చేయించి 12 రోడ్లు, 150.7 కిలోమీటర్లు, రూ. 219.5 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేశారని పేర్కొన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇందుర్తి నుంచి సుందరగిరి వరకు సింగిల్ లైన్ రోడ్డును డబుల్ లైన్ గా మార్చి 10 కిలోమీటర్లు రూ. 15 కోట్లు ఖర్చు చేసి రోడ్డు వేశారని చెప్పారు.ఇందుర్తి నుంచి హుస్నాబాద్ వరకు డబుల్ లైన్ 16 కిలోమీటర్లు రూ. 24 కోట్లు చేసి రోడ్డు వేశారు.

శనిగరం నుంచి సుందరగిరి వరకు 12 కిలోమీటర్లు రూ. 18 కోట్లతో రోడ్డు వేశారు. కరీంనగర్ తీగలగుట్టపల్లి ఆర్ఓబీ నిర్మాణం కోసం రూ. 154. 74 కోట్లు మంజూరు చేయించి, పనులు చేస్తున్నారని చెప్పారు.జాతీయ రహదారులు నిర్మాణానికి బండి సంజయ్ కుమార్ కంకణబద్ధులై జాతీయ రహదారి కరీంనగర్ నుంచి వరంగల్ 4 లైన్ రూ. 2146. 86 కోట్లు,కరీంనగర్ నుంచి జగిత్యాల 4లైన్ రూ. 2151.35 కోట్లు,ఎల్కతుర్తి నుంచి సిద్ధిపేట వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం రూ. 578.85 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్న జన నాయకులు బండి సంజయ్ కుమార్ ని తెలిపారు.

ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు పోందటం కోసం సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఎక్స్టన్షన్ సెంటర్ కు రూ. 20 కోట్లు మంజూరు చేయించి, సాంకేతిక పరిజ్ఞానం, విద్యా అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి బండి సంజయ్ కుమార్ ని తెలిపారు.ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాలకు అటానమస్ ఓదా కల్పించారు.శాతవాహన యూనివర్సిటీకి 12 బీ ఓదా కల్పించి, యూనివర్సిటీ అభివృద్ధి కోసం రూ. 30.366 కోట్లు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశారని,రుక్మాపూర్ లో సైనిక్ పాఠశాలను ఏర్పాటు చేశారని, అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలు తీసుకొని వచ్చి రూ. 12 వేల కోట్లతో కరీంనగర్ పార్లమెంటును అభివృద్ధి బాట పట్టించారన్నారు. ఇవన్నీ చేసిన బండి సంజయ్ కుమార్ పై అవకాలు చవాకులు పేల్చుతూ, కాంగ్రెస్ నాయకులు కాలం వెల్లబుస్తున్నారు, తప్పా కాంగ్రెస్ వల్ల ఈ ప్రాంతానికి ఏమి ప్రయోజనం లేదని తెలిపారు.

కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టడం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ తంటాలు పడుతున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంటులో బండి సంజయ్ కుమార్ పై పోటీకి కాంగ్రెస్ నాయకులు జంకుతున్నారని, ఎంపీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. కాబట్టి కాంగ్రెస్ నాయకులు విమర్శలు మాని , కరీంనగర్ పార్లమెంటు, హుస్నాబాద్ నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేస్తారో, చేసింద్రో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ చతికిలపడి, ఎంపీ ఎన్నికల్లో విజయం సాధిస్తున్నామని పగటి కలలు కంటున్నారన్నారు. దమ్ముంటే హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపించాలని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, కరీంనగర్ గోంతును దేశ వ్యాప్తంగా వినిపించిన ఘనత బండి సంజయ్ కుమార్ ది అని అన్నారు.

## ప్రైవేట్ ప్రాక్టీస్‌పై జరుగుతున్న ప్రభుత్వ అధికారుల దాడులను నిలిపివేయాలి

**-మాజీ ఎంపీటీసీ, తెలంగాణ ఉద్యమకారుడు, డాక్టర్ రవి**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** ప్రైవేట్ వైద్యులపై జరుగుతున్న ప్రభుత్వ అధికార దాడులను నింపివేయాలని మాజీ ఎంపిటిసి ఆర్ఎంపి జనగామ రవి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రోజున పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చి ప్రభుత్వం ద్వారా ప్రథమ చికిత్స చేయుటకు అలాగే దూర ప్రాంతాల ప్రజల నుండి అత్యవసర చికిత్స చేసి ప్రభుత్వ దవాఖానాలకు పంపాల్సిందిగా గత ప్రభుత్వాలు మాకు శిక్షణ ఇచ్చింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మాకు శిక్షణ ఇచ్చి ప్రభుత్వ దావకానాల్లో ప్రాథమిక హెల్త్ సెంటర్లలో మా యొక్క వైద్యాన్ని వాడుకోవాల్సిందిగా అలాగే బస్తి దవఖానలో నియమించాలని ప్రభుత్వాన్ని ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ని అలాగే ఆరోగ్య శాఖ మంత్రికి ఆర్ఎంపీల తరఫున ఆయన తెలియజేశారు

## తెలంగాణ జెన్కో సిఎండిని కలిసిన విద్యుత్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /ఏప్రిల్.16/ అక్షరం న్యూస్:** తెలంగాణ జెన్కో సిఎండి ఎస్.ఏ.ఎం. రిజ్వి ని విద్యుత్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. విద్యుత్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ముద్రించిన డైరీ, క్యాలెండర్ ను జెన్కో సిఎండి చేతుల మీద ఆవిష్కరించారు. ఈసందర్భంగా డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు విద్యుత్ ఉద్యోగుల సమస్యలను సిఎండి దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ప్రధానంగా డిప్లొమా ఇంజనిర్లకు సంభందించిన పదోన్నతుల పై చర్యలు తీసుకోవాలని కోరగా ..సానుకూలంగా స్పందించిన సిఎండి త్వరలో డిప్లొమా ఇంజనీర్లు ఎదుర్కొంటున్న సమస్యను పరుష్కరిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిప్లొమా ఇంజనిర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారు డి.వేణుగోపాల్ ,7వ దశ జోనల్ సెక్రెటరీ డి.శ్యామసుందర్ రావు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే పై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కేసు నమోదు

**- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారంటూ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పలుమార్లు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు**
**- హైదరాబాద్ లో ఎన్నికల ఉన్నత అధికారికి ఫిర్యాదు చేయగా కదిలిన జిల్లా యంత్రాంగం**
**- ఎమ్మెల్యే కునంనేని పై ఫిర్యాదు చేసిన ఎంపిడిఓ ఐపీసీ 188, 171సి ఐపీసీ కేసు నమోదు చేసిన పాల్వంచ రూరల్ యస్ ఐ**


ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే పై చర్యలేవి....?
- ఆధారాలతో ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా చర్యలు శూన్యం
- ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్

**భద్రాద్రి జిల్లా / కొత్తగూడెం/ ఏప్రిల్.16/ అక్షరం న్యూస్ :** కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని పై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన కింద కేసు నమోదైంది.తెలంగాణ లో లోక్ సభ ఎన్నికలకు గత నెల 16వ తేదీ నుండి ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సంగతి తెలిసిందే .ఎన్నికల కోడ్ ఉల్లంఘించి సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,న్యాయవాది యెర్రా కామేష్ పలుమార్లు జిల్లా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు కానీ ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో హైదరాబాద్ లోని రాష్ట్ర ఎన్నికల చీఫ్ సెక్రెటరీ కి ఫిర్యాదు చేయడంతో తక్షణం విచారణకు ఆదేశించిన అధికారి ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన పాల్వంచ ఎంపిడివో ఎలాంటి అనుమతులు లేకుండా పాల్వంచ మండలంలోని తొగ్గుడెం పంచాయతీ మరియు జగన్నాథ పురం పంచాయతీలో 23.03.2024న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ఎలాంటి అనుమతులు లేకుండా టెంటు వేసి ప్రజలతో సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొంటూ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు పై ఎన్నిక కోడ్ ఉల్లంఘన కింద పిర్యాదు చేసిన ఎంపిడిఓ . పాల్వంచ రూరల్ పోలీస్ వారు ఐపీసీ 188 మరియు 171సి సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది.

## కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం రౌండ్ టేబుల్ సమావేశం



**జ్యోతి నగర్ ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వరన్న గెలుపుకై రామగుండం కార్పొరేషన్ డివిజన్లో పర్యటన లో భాగంగా మంగళవారం ఉదయం 1వ డివిజన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి దశ దిశ నిర్దేశం చేశారు.1వ డివిజన్ కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, రామగుండం కార్పొరేషన్ కోఆర్డినేటర్ నారాయణదాస్ మారుతి, రాయదండి మాజీ సర్పంచ్ ధర్మాజీ కృష్ణ,పట్టణ నాయకులు శివరాత్రి గంగాధర్ మాడిశెట్టి రవి,ఎండి అత్తరుద్దీన్ ,అసాది వేణుగోపాల్,డివిజన్ నాయకులు కత్తర్మల నర్సింగ్, పల్లికొండ నరేష్, దాముఖ వంశీ,దాముఖ అనిల్ ,కుమ్మరి మొండి,జాబు కొమరయ్య, గన్న పద్మయ, వేల్పుల అంజి ,మేడి సురేష్, గుణాల గంగాధర్,గణేష్ వినోద్, రవి, భీమ్రాజ్, సలావుద్దీన్, దేవి రాజయ్య, యూత్ నాయకులు చింటూ, శ్రవణ్, పర్నాంది జశ్వంత్,పుల్లకోల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు .

## సివిల్స్‌లో సత్తా చాటిన 51 మంది ముస్లింలు



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఏప్రిల్.16 అక్షరం న్యూస్:** యూపీఎస్సీ మంగళవారం నాడు ప్రకటించిన సివిల్ సర్వీస్ ఫలితాల్లో 50 మంది ముస్లిం అభ్యర్థులు తమ సత్తా చాటి పలు సర్వీసులలో నియామకాలు పొందడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎం.డీ.యాకూబ్ పాషా మంగళవారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతేడాది మే 28న నిర్వహించిన ప్రిలిమ్స్ లో 13 లక్షలు మంది విద్యార్థులు హాజరు కాగా, సెప్టెంబర్ 15న జరిగిన మెయిన్స్ పరీక్షలో 14,624 మంది హాజరు అయ్యారని, అందులో 1016 మంది పలు సర్వీసులలో ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో వీరి సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లక్ష్యంతో ముందుకు సాగితేనే ఎంచుకున్న రంగాల్లో విజేతలుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిర్మించారు.. వదిలేశారు..

**- నిరుపయోగంగా డంపింగ్ యార్డులు**
**- ప్రజాధనం దుర్వినియోగం..!**
**- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా షెడ్లు**
**- పట్టించుకోని అధికార యంత్రాంగం**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్):** పల్లెల్లో పరిశుభ్రత కోసం ప్రభుత్వం ప్రతి పంచాయతీకి రూ.లక్షలు వెచ్చిస్తోంది. చెత్తను సేకరించడానికి ట్రాక్టర్ తో పాటు డంపింగ్ యార్డులను నిర్మించింది. అక్కడే తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువులు తయారీ కోసం ప్రత్యేకంగా డంపింగ్ యార్డులను నిర్మించింది. ట్రాక్టర్ల ద్వారా చెత్త డంపింగ్ యార్డ్ లకు చేరుతున్నప్పటికీ ఎక్కడా తడి, పొడి చెత్తను వేరు చేయడం లేదు. నిర్వహణ లేక సెగ్రిగేషన్ షెడ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారుతుంది. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాలకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా మండలంలో రూ. లక్షలు వెచ్చించి పంచాయతీలకు డంపింగ్ యార్డులు నిర్మించారు. ఆర్భాటంగా నిర్మించినా.. అధికారులు వినియోగంపై శ్రద్ధ తీసుకోవడం లేదు. దీంతో గ్రామాల్లో తడి, పొడి వ్యర్థాలను విభజించే ప్రక్రియ కనిపించడం లేదు.

భీమదేవరపల్లి మండల పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డులను నిర్మించారు. ఒక్కో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కోదానికి రూ. 2.50 లక్షలు ఖర్చు చేసింది. ఎక్కడో కొన్ని గ్రామాల్లో మాత్రమే ఉపయోగంలో ఉన్నా, మిగతా అన్నిచోట్ల నిరుపయోగంగా ఉన్నాయి. డంపింగ్ యార్డ్ లను ఒక్కోదానికి ఈజీఎస్ (2,50,000), జీపీ (1,50,000) నిధులతో నిర్మించారు. డంపింగ్ యార్డుల్లో తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువు తయారీతో పాటు వానపాములను ఉత్పత్తి చేయాలని వీటిని నిర్మించారు. ఇక్కడ తయారైన ఎరువును రైతులకు విక్రయిస్తే పంచాయతీకి కొంత ఆదాయం సమకూరుతుంది. కానీ చెత్తతో ఎరువులు తయారు చేస్తున్న దాఖలాలు ఏ ఒక్క గ్రామంలో మచ్చుకైనా కనిపించడం లేదు.ప్రజలకు అవగాహన కల్పించి తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువులను తయారు చేయడానికి సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మండలంలో కొన్ని గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలిస్తుండగా, మరికొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డ్ లకు తరలించకుండా రోడ్లపై, ఇతర ప్రాంతాల్లో పారబోసి చేతులు దులుపుకుంటున్నారు. కొన్నిసార్లు డంపింగ్ యార్డ్ లో వేసిన చెత్తను, రోడ్లపై వదిలిన చెత్తకు నిప్పంటించి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో సెగ్రిగేషన్ షెడ్డులు నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డ్ కు తీసుకువెళ్లడం లేదు. అలాగే ఎరువులు తయారు చేసిన దాఖలాలు కూడా ఎక్కడ కనిపించడం లేదు. ఆశయం ఘనంగా ఉన్నా.. ఆచరణలో మాత్రం శూన్యం అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.





# అత్యుత్సాహంతో మాట్లాడి ఉన్న విలువను పోగొట్టుకోకు

**- పుట్ట మధుకర్ కు హితవు పలికిన రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు**
**- రహదారికి వినతిపత్రం అందజేత**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** అధికారం కోల్పోగానే, మతి భ్రమించిన పుట్ట మధుకర్ ఇష్టారీతిన మాట్లాడి ఉన్న విలువను తనకు తానే మంట కలుపుకుంటున్నాడని రామగిరి మండలం కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జెడ్పీచైర్మన్ గా పుట్ట మధు ఉన్న సమయంలోనే అధిక లోడ్ తో నడిచిన ఇసుక లారీలతో ధ్వంసమైన రహదారులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో జరిగినట్టు చూపించి మాట్లాడటం చూస్తుంటే పుట్ట మధుకు నిజంగానే మతి భ్రమించిదేమో అనిపిస్తుందన్నారు. రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలో ఉన్నన్ని రోజులు ఏనాడు ఇసుక లారీల వల్ల జరిగిన నష్టాలపై, పోయిన ప్రాణాలపై జరిగిన ప్రమాదాలపై పెదవి విప్పని పుట్ట మధు.. కాంగ్రెస్ ప్రజా పాలనను ఓర్వ లేక పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డిపాజిట్ ఓట్ల కొరకు మంత్రిదుద్దిళ్ళ శ్రీధర్ బాబు పై అక్కసు వెళ్ళగకుతున్నారని దుయ్యబట్టారు.మతి భ్రమించి మాట్లాడిన పుట్ట మధు అసత్యపు వ్యాఖ్యలకు సాక్ష్యంగా నిలిచిన రహదారికి వినతిపత్రం అందజేశారు. రహదారి ఎప్పుడు ధ్వంసం అయిందో మీ పార్టీ నాయకులనైన అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరేల్లీ కొమురయ్య గౌడ్, బీవీ స్వామి గౌడ్, మాజీ ఎంపీటీసి ముస్త్యాల శ్రీనివాస్, కాంగ్రెసు నాయకులు కొరకొప్పుల తులసీ రాం,సెంటినరి కాలని టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దాసరి శివ లద్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోగరి చంద్రయ్య , తాటి సతీష్ సిద్ధం రామనారాయణ, మరుకొండ సంతోష్, సిద్ధం మురళి కృష్ణ, ఎడ్ల రమేష్, మేడ గోని రామచంద్రరావు, గండి పైడయ్య కల్వచఇన్చా ర్జ్ యూత్ నాయకులు రేన్ల కృష్ణమూర్తి తాటి సతీష్ తాండ్ర ప్రవీణ్ కోసి %=+%3 ఫిట్ సెక్రటరీ రామిల్ల మనోహర్ మార్కొండ సంతోష్ కండ శంకరయ్య ఆరెల్లి మహేందర్ సిద్ధం రామనారాయణ గాజుల భూమయ్య రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా శ్రీదర్ వీణ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌కు ఎంపికయిన రఘునాథపల్లి వాసి

**నిరుపేద విద్యార్థికి 554వ ర్యాంకు**





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 16:** యూపీఎస్సీ ప్రకటించిన సివిల్స్ పరీక్ష ఫలితాల్లో జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేం ద్రానికి చెందిన కొయ్యడ ప్రణయ్ కుమార్ అనే నిరుపేద విద్యార్థి రెండవ ప్రయత్నంలో 554వ ర్యాంకు సాధించి సివిల్స్ కు ఎంపికయ్యాడు. రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రభాకర్ - లక్ష్మి దంపతులు బతుకుదెరువు కోసం కొన్నిసంవత్సరాల క్రితం హైదరాబాదుకు వలస వెళ్లారు. వారి మూడవ కుమారుడైన ప్రణయ్ కుమార్ పదవ తరగతి వరకు నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, గజ్వేల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్, కూకట్ పల్లి జేఎన్టియులో బిటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదివాడు. అనంతరం ఎలాగైనా సివిల్స్ సాధించాలనే పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్టడీ సర్కిల్లో చేరి కష్టపడి చదివి రెండవ ప్రయత్నంలో 554వ ర్యాంకు సాధించి సివిల్స్ కు ఎంపికయ్యాడు దీంతో ప్రణయ్ కుమార్ కు ఐఏఎస్ అయ్యే అవకాశం లభించనున్నది, గత సంవత్సరం యూపీఎస్సీ పరీక్షల్లో వెలుబడిన ఫలితాల్లో మొదటిసారి ప్రణయ్ కుమార్ కు 885 ర్యాంకు సాధించి ఐఎఫ్ఎస్ కు ఎంపికయ్యాడు, ఈ ర్యాంకుతో ఐఏఎస్ లభించకపోవడంతో ఎలాగైనా ఐఏఎస్ అయ్యే సాధించాల లక్ష్యంతో రెండోసారి యూపీఎస్ ద్వారా మళ్లీ పరీక్ష రాసి 554 ర్యాంకు సాధించాడు దీంతో ప్రణయ్ ఆశయ%శీ% నెరవేరింది, కాగా రఘునాథపల్లి లో ఉంటున్న ప్రణయ్ కుమార్ తల్లిదండ్రులు ఆనందం వెల్లు విరిసింది, రఘునాథపల్లి ప్రజలు ప్రణయ్ కు అభినందనలు తెలిపారు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఫోన్ ద్వారా ప్రణయ్ ను అభినందించారు.

# మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీరామనవమి వేడుకలు



**పెద్దపెల్లి రూరల్ ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** మథర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థిని,విద్యార్ధులు మామిడి ఆకుల తోరణాలతో అరటి ఆకులతో అలంకరించుకొని జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, విభాగ అధిపతి బూర్ల శ్రీనివాస్,రమేష్, వంశీ , మరియు పద్మ గార్లు సీతారామ ,లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలను కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ నుండి తోడుకొని తీసుకొచ్చారు. తదుపరి కళాశాల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వెడికలు జరిపించారు. తరువాత పులిహోర దద్దోజనం పాయసం సిర వంటి రకరకాలతో కూడిన ప్రసాదము సీతారాముల కు నైవేద్యం అర్పించారు తదుపరి ప్రసాదం అన్ని విభాగాల అధ్యాపకులకు మరియు విద్యార్థిని, విధ్యార్ధులకు అందించారు. కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత మాట్లాడుతూ ఈ క్రోధి నామ సంవత్సరం లో వచ్చిన శ్రీరామనవమి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శ్రీరామనవమి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, విభాగధిపతి బూర్ల శ్రీనివాస్ ,
ఏఓ పవన్ , మరియు సిఎస్సి డిపార్ట్మెంట్ రమేష్, వంశీరాజ్,పద్మ , శ్రీధర్,సవిత, రేణుక, కిశోర్, షబానా బేగం,హిమబిందు, స్వాతి, రాకేశ్, బూమ్లింగం,శశికాంత్,నవ్య, ఫాతిమా, తిరుమల, భువన, చంద్రమౌళి మరియు వివిధ విభాగ అధిపతులు సదానందం, సంతోష్, ఏజాజ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో అక్రమ కూల్చి వేతలు స్థలాల కబ్జా



- హైకోర్టు తీర్పు ఎమ్మెల్యే,జిఎం లకు చెంపపెట్టు..
- 72 క్వార్టర్ల బాధితుల ఆరోపణ.
- సింగరేణి క్వార్టర్లను కూల్చడం మూర?త్వం.

**కాంగ్రెస్కు ఓట్లు వేయొద్దంటూ బస్సుయాత్ర చేస్తాం**

**జ్యోతి నగర్ ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** శివాజీ నగర్ లోని 60 ఏళ్లగా ఉంటున్న సింగరేణి కార్మికుల క్వార్టర్లను అభివృద్ధి రోడ్ల వెడల్పు కారణంతో కూల్చివేతలకు పాల్పడడం మూర?త్వమని ఎమ్మెల్యే అండతో సింగరేణి క్వార్టర్ల కూల్చివేతకు ప్రయత్నించడం స్థలాలను కబ్జా చేయడమేనని 72 క్వార్టర్ల బాధితులు హెచ్ఎంఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తోట వేణు ఓల్డ్ అశోక థియేటర్ బాధితుడు వేముల అశోక్ లు ఆరోపించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాము కోర్టులలో అనుమతి పొందకుండా కేవిటి వేశారని బాధితుల మందరం కలిసి హైకోర్టును సంప్రదిస్తే ఎమ్మెల్యేకు జయం కు హైకోర్టు తీర్పునిచ్చిందని బాధితుల పక్షాన స్టే మంజూరు చేసిందని వారన్నారు. హైదరాబాద్ మాదిరిగా గోదావరిఖని మార్చాలన్న ఎమ్మెల్యే ఆలోచనలు ప్రధాన చౌరస్తా నుండి శివాజీ నగర్ లోని 80 క్వార్టర్లను ను ఒకే వైపు తొలగిస్తామనడం మూర?త్వమని డిమార్ట్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ స్థలాలను కబ్జా చేసి వారికి అమ్మే ప్రయత్నం చేస్తున్నాడని వంద రోజుల్లోనే తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడని క్వార్టర్లను కూల్చే ప్రయత్నం చేస్తే పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బాధితులు బస్సు యాత్ర చేపట్టి తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయొద్దని ప్రచారం నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రధాన చౌరస్తా నుండి శివాజీ నగర్ సింగరేణి క్వార్టర్లను తొలగించే ముందు మరోవైపు ఉన్న పోచం మైదానంలోని ఈ షాపింగ్ కాంప్లెక్స్ లను చేయాలని రోడ్డుకి ఇరువైపులా కూల్చివేతలు చేపడితే తాము అభివృద్ధిని స్వాగతిస్తామని అన్నారు. కానీ ఎమ్మెల్యే జీఎం ఒకవైపు క్వాటర్లను తొలగించాలనే ఆలోచన చేస్తూ మరోవైపు షాపింగ్ మాల్ పోచమ్మ మైదానంలో అక్రమంగా వెలిసిన భవనాలను తొలగించకుండా వారికి అండగా ఉంటూ సింగరేణి కార్మికుల క్వార్టర్లను కూల్చేందుకు కుట్ర పన్నడం ఎమ్మెల్యే మతిలేని విధానానికి నిదర్శనమని ఆరోపించారు. .వందేళ్లు లీజుకు ఉన్న అశోక్ టాకీస్ ను ఎలాంటి నోటీసు లేకుండా కూల్చివేయడం మూర?త్వం అన్నారు. తమకు అన్యాయం చేసిన వారికి తగిన శిక్ష కేసులు ఉంటాయని తాము వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో సింగరేణి 72 క్వార్టర్ల బాధితులు హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట వేణు,న్యూ ఇండియా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల అశోక్,శంకర్, రామస్వామి,రమేష్,మాదాసు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం

- వివిధ పార్టీల నుంచి కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరిక
- ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన తన దృష్టికి తేవాలి ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి జిల్లా /చుంచుపల్లి/ ఏప్రిల్.16/ అక్షరం న్యూస్ :** వివిధ పార్టీల నుంచి సుజాతనగర్ మండలం, కోమటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ నందు జగిరిన సుజాతనగర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా వీరికి కూనంనేని పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేసిన అనంతరం ఆయనమాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన అనతికాలంలో నియోజకవర్గంలో వివిధ పథకాల క్రింద మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు పూర్తిచేశామని, ఇంకా కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభిరుద్ధి పనులు చేపడతామని, ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన తన దృష్టికి తేవాలన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న నాయకులు అనుబంధ ప్రజా సంఘాల్లో భాద్యత తీసుకొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జక్కుల రాములు, భూక్యా శ్రీను, కేశవరావు, దండు సురేష్, మంగ్యా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధి పనులవద్ద వేసవి చేపట్టాలి ఎమ్మెల్యే కూనంనేని**

వడదెబ్బకు గురై చుంచుపల్లి మండలం, పెనుబల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి, గిరిజన మహిళా బూరుగు వెంకటమ్మ (55) మంగళవారం మృత్యువాత పడింది. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పెనుబల్లి గ్రామంలోని వెంకటమ్మ గృహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. అధికారులు పనులు జరిగే ప్రాంతాల్లో వేసవి రక్షణ చర్యలు చేపట్టాలని, వారికి కావాల్సిన రెస్టు షెల్టర్లు, టెంట్లు, త్రాగునీరు, ఓఆర్ఎస్, ప్రాథమిక చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.
జరిగిన సంఘటనను ఫోన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మృతురాలి కుటుంబ కుటుంబానికి ప్రభుత్వం రూ. 20లక్షల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, ఉపాధి అధికారులు పనులు జరిగే క్షేత్రాలను సందర్శించి పనులను, రక్షణచర్యలను పర్యవేక్షించాలని కోరారు. జిల్లా కలెక్టరుతో తోపాటు సంబంధిత జిల్లా అధికారులు ఉపాధి పనులపై దృష్టి సారించి కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలకు ఆదేశించాలని కోరారు. నివాళులర్పించినవారిలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి రెడ్డి శ్రీను, నర్సింహారావు, భూలక్ష్మి, భద్రమ్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన కాంగ్రెస్ పార్టీ జాతీయ ఐఎన్టియుసి నాయకులు బాబర్ సలీం పాషా, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్

**జ్యోతి నగర్ ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ పీకే రామయ్య కాలనికి చెందిన దినసరి కూలి సభాని జెగత్ భర్త సంజయ్ జగత్ గత ఆరు నెలల క్రితం మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుండి వెళ్లిపోయిన సమయంలో మడిపెల్లి మల్లేష్ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి స్థితిగతులు తెలుసుకొని తినడానికి ఇంట్లో బియ్యము నిత్యవసర సరుకులు లేవని వారు తెలపడంతో మడిపెల్లి మల్లేష్ బాదిత కుటుంబానికి ధైర్యం చెప్పి వారికి ఒక నెలకు సరిపడా బియ్యం నిత్యవసర సరుకులు ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో అందజేసి ఆ కుటుంబానికి భరోసాగా నిలిచారు. వారు ఉంటున్న ఇంటికి తలుపులు లేవని తెలుసుకొని మంగళవారం రోజున సభాని జగత్ ఇంటికి నూతన తలుపు బిగించారు.




అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ పది రోజుల క్రితం ఈ కుటుంబానికి విద్యుత్ మీటర్ కూడా అమ్మర్చి ఆ ఇంటికి వెలుగులు నింపమని సభాని జగత్. తో పాటు వృద్ధాప్యంలో ఉన్న అత్త మరియు ఐదుగురు చిన్న పిల్లలతో ఇంటికి తలుపు లు లేకుండా భయంతో బిక్కుబిక్కుమంటూ ఉంటున్నామని దయచేసి మా ఇంటికి తలుపుపెట్టియ్యమని సభాని జగత్ ఆరోజు వేడుకోవడం జరిగిందని వీరి పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా కి నూతన తలుపులకు 5000 రూపాయల ఖర్చు వస్తుందని చెప్పడం జరిగిందని వారు వెంటనే స్పందించి ఆ ఇంటికి నూతన తలుపులు పెట్టడం కోసం తన వంతు సహాయంగా 3000 వేల రూపాయలు అందించారని వారి యొక్క దాతుత్వాన్నికి ఫౌండేషన్ తరపున మరియు బాదిత కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మల్లేష్ తెలిపారు. మిగతా 2000 రూపాయలు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో ఈ గృహానికి తలుపు పెట్టియ్యడం జరిగిందని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారుఈ కార్యక్రమానికి సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా కి మరియు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరికీ సబాని జగత్ కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో పెనుగొండ తిరుపతి, గౌరదీప్, మోహన్ సాత్నాని, రాంప్రసాద్,దానంజయ్, తదితరులు పాల్గొన్నారు .

# కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటాం: నామ





- అధైర్యపడొద్దు అండగా ఉంటా ..నామ

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం కొట్లాట కేసుకు సంబందించిన కేసులో ఖమ్మం జిల్లా జైలు లో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలను మంగళవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు , పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ,జిల్లా నాయకులు జీవన్ జైలులో పరామర్శించారు . ఈ సందర్భంగా ఎంపీ నామ జైలు లోపలికి వెళ్లి, బాధిత పార్టీ కార్యకర్తలు ధనేకుల హన్మంత రావు, ధనేకుల మాధవరావు, చల్లా హరి, చల్లా నాగేంద్ర బాబు, చల్లా నరేష్ లను ములాఖత్ లో కలిసి,మాట్లాడి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యకర్తలను పార్టీ కన్న బిడ్డల్లా కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని నామ ఈ సందర్భంగా అన్నారు. కార్యకర్తలే పార్టీకి రథసారధులు, దిశా నిర్దేశకులని, వారికి ఏ కష్టమొచ్చినా అండగా ఉండి కాపాడుకుంటామని, .అధైర్యపడాల్సిన పని లేదని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుగోమ్మలని అన్నారు. అక్కడే ఉన్న కామేపల్లి మండల నాయకులు తోను, బాధిత కుటుంబ సభ్యులతోను మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు .కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, తాళ్లూరి జీవన్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ, పార్టీ కామేపల్లి మండల నాయకులు వడియాల కృష్ణారెడ్డి, తీర్దాల చిదంబరం, కృష్ణ ప్రసాద్,అచ్చయ్య, నూనావత్ సూర్య పాల్గొన్నారు.

## రైతులు ఎలాంటి ఆందోళనలకు లోన్ కావొద్దు

- మక్కాన్ సింగ్ రామగుండం ఎమ్మెల్యే లేఖ

**జ్యోతి నగర్ ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రైతు బంధువులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులను, బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరిని నేను కోరుతావున్న మీరు పండించిన పంట చేతికి వచ్చింది, బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు నీళ్లు రాలేదు అని ఎన్ని మాయమాటలు చెప్పిన అబద్దాలు ప్రచారం చేసినారు, చివర ఆయకట్టు వరకు ఈ రోజు వరకు కూడా వివిధ పంటల కోసం నీళ్లు అందించి చిత్త శుద్ధి తో పని చేస్తున్నాం అని అన్నారు. వరి కోతలు మొదలు అయినాయి, ఐకేపీ, పీపీసీ, కేంద్రాల్లో వడ్లు కొనుగోలు సైతం ప్రారంభం అయినాయి కాబట్టి అధికారులు, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహలు కుమ్మక్కయి తాలు, తరుగు పేరిట రైతులను ఇబ్బంది చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకోడం జరుగుతుంది నాకు తెలియజేయండి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే తెలియజేస్తున్నారు అని వివరించారు. ప్రతి రైతు సంతోషంగా ఉండాలి, రైతు కన్నీరు తీసుకురావాలని ప్రయత్నం చేస్తే ఎవ్వరిని వదిలి పెట్టేది లేదు వాళ్ళ ను జైల్లకు పంపడం జరుగుతుంది. కాంగ్రెస్ నాయకులు ప్రతి గ్రామం లో కొనుగోలు కేంద్రం ను పరిశీలించి అక్కడ ఏదైనా రైతులకు ఇబ్బంది జరిగే అవకాశం ఉంటే నా దృష్టి కి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచనలు చేశారు .

## పేద యువతి పెళ్ళికి వంట పాత్రలు అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సానియా పెళ్లికి మంగళవారం వంట పాత్రలను సీనియర్ జర్నలిస్టు ఆధ్వర్యంలో సానియా తల్లికి అందజేశారు. ఈనెల 21న పెళ్లి ఉండగా ఉమ్మడి కరీంనగర్ మైనార్టీ పోలీస్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం యువజన పెళ్లిలకు సహాయం చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా రిటైర్డ్ సీఐ షేర్ అలీ ని సంప్రదించగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో వధువుకు వంట పాత్రలు అందజేస్తామని తెలియజేసి కమాన్ పూర్ పంపించారు. దీంతో ఆ వంట పాత్రలను సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు సతీష్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎం ఏ రఫీ మరియు అస్గర్ అందజేశారు.

## రేషన్ షాప్స్ ఆకస్మికంగా తనిఖీ

-ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహాశీల్దార్ మంగమ్మ




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్16/అక్షరం న్యూస్:** మండల పార్థిలో జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహాశీల్దార్ మంగమ్మ. ఐజ మున్సిపాలిటీ పరిధి లోపల ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ చేసిన షాపు వివరాలు కురువ రాములు షాపు నెం 08 అనంతమ్మ షాప్ 01 యు. సురేష్ బాబు షాప్ 02 నారగడ్డ ఈరన్న 04 గీతా కళ్యాణి షాప్ 05 కీర్తి షాప్ 06 ఎం రమాదేవి 09 కే మాధవి లత 10 పి రాధ 11 ఎం రమాదేవి 12 ఎస్ శ్రీధర్ 43 యు సుజాత 44 ఆర్ వసంత 45 ఇంచార్జి వసంత 46 షాపులని ఆకస్మితంగా తనిఖీ చేసి సిబిలను,ఆర్ఓ లను,కాటాలను క్షుణ్ణంగా పరిశీలించింది మరి అంతే కాకుండా వినియోగదారులను కూడా పిలిచి బియ్యాన్ని తినండి కాని అమ్ముకోకూడదు అని వారికి చెప్పింది ఈ విధంగా అమ్ముకున్నట్లయితే మీ యొక్క కార్డులను రద్దు చేస్తాం అని కూడా కార్డు వినియోగదారులు కూడా తెలియజేసింది మరి అంతే కాకుండా బ్లాక్ మార్కెట్ ఎవరు కూడా ప్రోత్సహించొద్దని కూడా డీలర్లకు సూచించింది. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ఎక్కువ బ్లాక్ మార్కెట్ దొరుకుతుంది కనుక కస్ట్యూమర్లు ఎవరు కూడా బియ్యాన్ని అమ్ముకోవద్దండి తినండి దాంట్లో పౌష్టికమైన పదార్థాలతో కూడిన ఫోర్ ఎక్స్ ప్రోటీన్స్ ఉంటాయి కనుక దొడ్డు బియ్యం అయినా సరే ఆ పోరిక్ ప్రోటీన్స్ వాటిని తిని అందరు కూడా రక్తహీనత నుండి మీరు కాపాడుకోండి అని మంగమ్మ ఎన్ఫోర్స్మెంట్ కార్డు వినియోగదారులకు తెలియజేసింది మండుటెండలో కూడాఆమె లెక్క చేయకుండా మున్సిపాలిటీ లోపల ఆకస్మికంగా తనిఖీ చేసి డీలర్లను పరుగులు పెట్టించింది.

## సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలని ప్రస్తుత వేసవి కాలం దృష్ట్యా వివిధ వార్డులలో మంచినీటి ఎద్దడి విషయంలో గానీ మరి ఇతర సమస్యల శానిటేషన్ ఎలక్ట్రికల్ విషయంలో గానీ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయుటకు కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. పట్టణ ప్రజల ఫిర్యాదులను సెల్ నెంబర్ 63031 27484 కు కాల్ చేసి మీ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోగలరని తెలియజేశారు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కోరారు.

## శ్రీ రామనవమి కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొనే భక్తుల కొరకు వైద్య శిబిరాలు ఏర్పాటు

- భద్రచాలం శ్రీరామనవమి కళ్యాణోత్సవ వేడుకలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎం.హెచ్.ఓ డా.శిరీష




**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ ఏప్రిల్.16/ అక్షరం న్యూస్:** శ్రీరామనవమి కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొనే భక్తుల కొరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేయడమైనది. భద్రచాలం శ్రీరామనవమి కళ్యాణోత్సవ వేడుకలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.శిరీష సందర్శించారు. ఈసందర్భంగా డిఎం. హెచ్. ఓ మాట్లాడుతూ భద్రాచలంలో జిల్లా మాస్ మీడియా విభాగ బృందం అన్ని ఆరోగ్య శిబిరాలలో ఐ.ఇ.సి మెటీరియల్లు అందించడం జరిగినదని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమం గురించి ప్రజలకు సమాచారం, మరియు అవగాహనను కల్పించడానికి పోస్టర్లు మరియు పాంప్లెట్స్ ఫ్లెక్సీలు ఉపయోగపడతాయని, ముఖ్యంగా ఆలయ ప్రాంగణంలో ఎక్కువగా ఐ.ఇ.సీ .మెటీరియల్లు పంపిణీ చేయడం జరిగిందని, వైద్య శిబిరం వద్ద దిరికే సౌకర్యాలను ప్రజలకు అవగాహనను కల్పించారు . డిసి.హెచ్.ఎస్ డాక్టర్ రవి బాబు, అడిషనల్ డిఎం.అండ్.హెచ్. ఓ డాక్టర్ భాస్కర్ నాయక్, డిప్యూటీ . డిఎం.అండ్.హెచ్.ఓ భద్రాచలం డాక్టర్ రాజ్ కుమార్ , డిప్యూటీ డిఎం.హెచ్.ఓ కొత్తగూడెం డాక్టర్ సుకృత , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ చైతన్య ,డాక్టర్ రాకేష్ , డాక్టర్ శివకుమార్ , జిల్లా మాస్ మీడియా విభాగం నుండి డిప్యూటీ డెమో ఎండి. ఫైజ్ మొయుద్దిన్ , హెల్త్ ఎడ్యుకేటర్స్ టి.విజయ్ కుమార్ ,పి.బేబీ , జి.శారద మరియు క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షణకు ప్రత్యేక చర్యలు



- అగ్ని ప్రమాదాలు జరగకుండా అటవీశాఖ జాగ్రత్తలు
- శాట్ లైట్ పాయింట్లను అనుసరించి నిఘా ...
- మంటలను ఆర్పడానికి ఫైర్ బ్లోయర్స్ బృందాలు

**దొమ్మటి రాజేష్, అక్షరం ప్రతినిధి, పెద్దపల్లి:** భానుడు ఉగ్రరూపం దాల్చడంతో ఎండలు మండి పోతున్నాయి. ఈ నేపథ్యంలో అడవులలో అగ్ని ప్రమాదాలు సంభవించి అటవీ సంపద ఆహుతి అయ్యే అవకాశాలు ఉండటంతో పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లా 5లక్షల ఎకరాల విస్తీర్ణం కలిగి ఉండగా 31,100 హెక్టార్ల విస్తీర్ణంలో ఆరువులు వ్యాపించి ఉన్నాయి. జిల్లా భూ విస్తీర్ణంలో 14 శాతం ఉన్న అడవులు వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలకు గురి అవుతున్నాయి. ఈ నేపథ్యంలో అగ్ని ప్రమాదాల నివారణ కోసం జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య ఆద్వర్యంలో అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్త చర్చలు తీసుకుంటున్నారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా సూచనలు పాటిస్తూ అడవుల రక్షణకు ఫారెస్ట్ ఆఫ్ ఇండియా నిత్యం శాటు లైట్ ద్వారా గూగుల్ మ్యాప్ చూసి పాయింట్ల ప్రకారం అక్షాంశాలు, రేఖాంశాలు ప్రకారం సూచనలు జారీ చేస్తుంది. దీనిని అనుసరించి అటవీ శాఖ అధికారులు అడవుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. అడవుల నరికివేతతో పాటు వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలపై ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ఆటవీ శాఖ అధికారుల అప్రమత్తం చేస్తుంది.

**అడవుల్లో ఫైర్ లైన్స్ ఏర్పాటు..**

అడవులలో చెట్ల ఆకులు రాలిపోయి అగ్ని ప్రమాదాలు జరగకుండా అటవీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. రాలిన ఆకులను 5 మీటర్ల వెడల్పుతో 100 మీటర్ల దూరం వరకు ఆకులను వేరు చేయడం ద్వారా ప్రమాదాలను నివారిస్తున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి ఈ ఏర్పాట్లు ఈ చేస్తున్నారు. అలాగే అగ్ని ప్రమాదాలను గుర్తించి ఫైర్ బ్లోయర్స్ బృందాలుగా వెళ్ళి మంటలు ఆర్పడం ద్వారా ఆటవీ సంపద రక్షణకు చర్యలు చేపడ్తున్నారు. జంతువులు, పక్షుల కోసం అడవుల్లో నీటి వసతి వేసవి కాలం నేపద్యంలో అడవి జంతువులు, దాహార్ధి తీర్చడానికి అటవీ శాఖ అధికారులు నీటి వసతి ఏర్పాటు చేస్తున్నారు. వాటర్ సాసర ఫీట్లు ఏర్పాటు చేసి, ట్యాంకర్ల ద్వారా నీటి సౌకర్యం కల్పిస్తున్నారు. అడవుల్లో ని అవకాశం అన్న చోట్ల చెలిమలు ఏర్పాటు చేస్తున్నారు. అక్కడక్కడ కుంటలలోనీటి వసతి కల్పిస్తున్నారు.

## అడవి సంపద రక్షణకు అందరి సహకారం కావాలి..



జిల్లాలో అడవుల రక్షణకు అటవీ శాఖ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందు కోసం ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని జిల్లా అటవీ శాఖ అధకారి శివయ్య పేర్కొన్నారు. ఇది మన సంపదని భావించినప్పుడే ఇది సాధ్యపడుతుందన్నారు. జిల్లాలో పారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా సూచనల ప్రకారం ఫైర్ బ్లోయేర్స్ బృందాలు అగ్ని ప్రమాదాల నివారణ కోసం పని చేస్తున్నాయని, అక్కడక్కడ అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ లైన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంథని, బిట్టువల్లి, ఎగ్లాస్పూర్ ఖమ్మంపల్లి పరిసర ప్రాంతాల్లోని అడవులో తునికాకు సేకరణ కోసం గుత్తేదారులు నిప్పుదుంటారని, ఆయలించాల తమ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. వ్యవసాయ క్షేత్రాలలో రైతులు వ్యర్థాలను కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆలాగే జంతువులు, పక్షుల కోసం వేసవి దృష్ట్యా అడవులలో నీటి వసతి కల్పించినట్లు శివయ్య తెలిపారు.

– జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య

## తక్కువ ధరకు ఫ్లాట్స్ ఇప్పిస్తానని మోసాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్ రిమాండ్‌కి తరలింపు...!

**- వేములవాడ డిఎస్పీ నాగేంద్రాచారి.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 16 (అక్షరం న్యూస్):** హైదరాబాద్, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో ఓపెన్ ఫ్లాట్స్ తక్కువ ధరకి ఇప్పిస్తానని అమాయక ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వాసులు చేసి వారికి రిజిస్ట్రేషన్ చేయకుండా బేధరింపులకు పాల్పడిన మేరుగు బాబు ని కొనరావుపేట్ పోలీస్ లు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పీ నాగేంద్రాచారి మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ....హైదరాబాద్, గజ్వేల్ పరిసర ప్రాంతాలలో తక్కువ ధరకే ఓపెన్ ప్లాట్స్ ఇప్పిస్తానని, ఉద్దేశ్యపూర్వకంగా అమాయకుల దగ్గర డబ్బులు వసూలు చేసి ఏ విధమైన రిజిస్ట్రేషన్ చేయకుండా మరియు వారి డబ్బులు తిరిగి చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తూ, ఆ విషయమై అడగడానికి వెళ్లిన బాధితులపై దాడికి ప్రయత్నించిన విషయమై కొనరావుపేట మండలానికి చెందిన మామిడిపల్లి గ్రామానికి చెందిన సాసాల పద్మ, రామన్నపేట గ్రామానికి చెందిన చెర్ల భూదవ్వ ల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి, సదరు నేరాలకు పాల్పడుతున్న కొలనూర్ గ్రామానికి చెందిన మేరుగు బాబు ను అదుపులోకి తీసుకొని విచారించగా, తను చేసిన నేరాలను ఒప్పుకొని, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తుల నుండి, హైదరాబాద్, గజ్వేల్ ప్రాంతాల్లో తక్కువ ధరకు ఓపెన్ ప్లాట్స్ ఇప్పిస్తానని, అతి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు అర్జి%శీ%చవచ్చని నమ్మించి, వారి దగ్గర నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేసి, తన స్వంత అవసరాలకు అట్టి డబ్బులను వాడుకొని, భాదితులకు రకరకాల కారణాలు చెప్తూ రిజిస్ట్రేషన్ వాయిదా వేసేవాడినని, ఎవరైనా డబ్బు బలవంతం చేస్తే చంపివేస్తనని బెదిరించేవాడినని తను చేసిన నేరం ఒప్పుకోవడంతో, అతడిని కోర్టు నందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలి%శీ%చడం జరిగిందని డిఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు..

**- హమాలీ కార్మికుల ముఠామేస్త్రి గొడ్ల కిసింది..**



**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన అంబేద్కర్ 133వ జయంతిని విజయవంతం చేసిన ప్రతిఒక్క కార్మికుడికి, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు హమాలీ కార్మికుల అన్నారుగూడెం ముఠామేస్త్రి గొడ్ల కిసింది అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జయంతి వేడుకలకు తమ కార్మికులు ఆర్థిక సాయంతో పాటు నిత్యం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క హమాలి కార్మికుడికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వీటన్నిటికీ ఆర్థికంగా సహకరించిన హమాలి కార్మికులతో పాటు ముఠామేస్త్రి కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు.. జి.బాబు, ఇ. బాబు సూరి, రంగ,నరసింహారావు, జన్ని , యాకోబు,లక్ష్మయ్య, రాములు, కృష్ణ, ప్రసాద్,నరేష్ ఇ.నాగేశ్వరరావు అబ్బాసు, మనోజ్,సంజీవరావు చిన్న నరసింహారావు తిరుపతిరావు కె.వెంకటి, జి.రవి, జనార్ధన్ ఇసనపల్లి వెంకటి, ఇసనపల్లి లోకయ్య, ఇసనపల్లి బాబు రాకేష్,పాపారావు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుడే నేరుగా డాక్యుమెంట్ రాసుకోవచ్చు..

**- వైరా సబ్ రిజిస్టర్ కరుణ..**



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్):** సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు నేరుగా రిజిస్టర్ కార్యాలయం సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఎలాంటి మధ్యలో డాక్యుమెంట్ రైటర్ ను ఆశ్రయించవలసిన అవసరం లేదని వైరా సబ్ రిజిస్టర్ కరుణ తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కరుణ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సంబంధించిన ఎలాంటి రిజిస్ట్రేషన్ అయిన అవి నేరుగా చేసుకునే విధంగా అవకాశం ఉందని దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యలో ఎవరిని నమ్మి ఎవరు వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన అవసరం లేదని నేరుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేయాలి ఏ విధంగా చేయాలి అని రిజిస్టర్ కార్యాలయంలో అడిగి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. డాక్యుమెంటేషన్ చేయవలసిన అవసరం లేదని ఎలాంటి వ్యక్తులు మీ వద్దకు వచ్చి రిజిస్ట్రేషన్ సంబంధించి మాయ మాటలు చెప్పి మిమ్మల్ని మోసం చేయాలని చూస్తే వారి వివరాలు నేరుగా మాకు ఇవ్వాలని ఆమె తెలిపారు. ప్రజల ముఖ్యంగా గమనించవలసింది సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సంబంధించి మేము అన్ని పనులు చేస్తాము డాక్యుమెంటేషన్ మేమే చేయాలి అని ఎవరైనా చెప్పినా అలాంటి వారి మాటలు అసలు నమ్మొద్దు అని తెలిపారు.

# నమ్మిన ప్రజలు తప్పు కాదు





**- నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీది తప్పు**
**- బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎంతో నమ్మి అధికారం కట్టబెడితే ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని పెద్దపల్లి భారత రాష్ట్ర సమితి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తుజమెత్తారు. ఇందులో ప్రజల తప్పు ఏమాత్రం లేదని, తప్పు చేసిన కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మంథని నియోజకవర్గ స్థాయి భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని రానున్న పార్లమెంటు ఎన్నికలపై పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి, ఎవరు ఉన్నప్పుడు చేసింద్రు అని ప్రజల గమనిస్తున్నారు టిఆర్ఎస్ పార్టీ చరిత్ర గల పార్టీ, తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ అని, మనం తెలంగాణ సాధించిన వాటిలో ఉన్నాం, అన్ని వర్గాలను ఆదుకున్న పార్టీ, వర్గాలను పార్టీ, ప్రజల గుండెల్లో నిలిచిపోయిన, ప్రజలకు అభివృద్ధి చేయడం గురించే ఆలోచించిన పార్టీ తెలంగాణ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల్లో ప్రజల కు ఏం చేసిందో ప్రజలకు అర్థం అయింది, అందుకే గ్రామాల్లో అందరూ కెసిఆర్ గుర్తు వస్తున్నాడని నమ్మిన ప్రజలు తప్పు కాదు, నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీది తప్పు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు ఆర్టీసీ బకాయి పడ్డ సంస్థ, తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ఆర్టీసీ ని నిధులు కేటాయించి అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ వాళ్లలో ఉచిత ప్రయాణం అనే పదం పెట్టి, మళ్లీ నష్టాల్లోకి తోసేసిందన్నారు. ఉద్యోగాల పేరిట మెగా డీఎస్సీ అని మోసం చేసి, 200 రూపాయల ఫీజు ని, 1000 రూపాయిలు చేసి నిరుద్యోగులను, మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలకు, అపాయింట్ మెంట్ ఆర్డర్ కాపీలను ఇచ్చి తామే ఉద్యోగాలు ఇచ్చినట్లుగా పత్రికలలో వేయించుకుంది రేవంత్ రెడ్డి సర్కారును ప్రజలు గమనిస్తున్నారన్నారు. 25,00 జీవన భృతి, కళ్యాణ లక్ష్మీ తో పాటు తులం బంగారం ఇస్తా అని నమ్మించి మహిళలను, ఋణ మాఫీ అని రైతులను, 1.వ తారీకు నా జీతాలు అని ఉద్యోగులను మోసపూరిత వాగ్దానాలతో మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఒక్క పొలం ఎండిపోలేదు.. కరోనా సమయం లో రైతులు ఇబ్బంది పడొద్దని రైతు బంధు వేసిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ పార్టీ పాలనలో పంటలు ఎండిపోయి ఎక్కడ ఎండిపోయిన అని మాట్లాడుతున్నారు. ఒక్క రైతులు ఇబ్బంది పడకుండా నిర్వహణా చేసింది కెసిఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు. అప్పుడు డిసెంబర్ 9 అని, ఇప్పుడు ఆగస్టు అని ముఖ్యమంత్రి చేసుకున్నాడని, అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు తీసుకుంటే 2000 ఫించన్, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వేస్తే 4000 ఫించన్ అన్నాడు మరి ఏడపాయే.. కాంగ్రెస్ పార్టీ గెలిచింది..అబద్దాలతోనే అని తేలిపోయిందని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి.. వలస పక్షులు వస్తాయి పోతాయని ఓటర్లు గుర్తించి తగిన నాయకుని ఎన్నుకోవాలని సూచించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎంపీ అభ్యర్థి ఒకే కుటుంబానికి ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ... ఈ కుటుంబానికి చెందిన వాళ్లు ఎక్కడి నుండి వచ్చారు, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. వాళ్ళు హైదరబాదీయులు వాళ్ళకు ఇక్కడి ప్రజలపై పట్టింపు ఉండదు.. వీళు ళ గెలిస్తే హైదరాబాద్ లోనే ఉంటారని, అదే కొప్పుల ఈశ్వర్ గెలిస్తే ఈ ప్రాంతం బిడ్డ ఇక్కడే ప్రజల మధ్య ఉండే నాయకుడని ప్రజలు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ చెందిన అభ్యర్థి గెలిస్తే హైదరాబాద్ కార్పోరేట్ ఆఫీసుల్లో ఉంటాడు.. వీకెండ్ కు ఒక సారి వస్తాడు..డబ్బు సంచులతో వచ్చి గెలిస్తే.. ఇక్కడ ప్రజలపై ఆరాటం ఉండదని.. పేర్కొన్నారు 100 కంపెనీ, వేల కోట్ల ఉన్న వీళ్ళ కుటుంబం ఈ ప్రాంతం లో గెలిచి, ప్రజల కు ఏం చేసారుని ప్రశ్నించారు.

**కాంగ్రెస్ పార్టీ దళితులను మోసం చేసిన పార్టీ..**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో మూడు ఎస్సీ పార్లమెంటు స్థానాలు ఉంటే రెండు మాదిరిగా సామాజిక వర్గాలకు, ఒకటి మాల సామాజిక వర్గానికి ఇచ్చిందని, కాని కాంగ్రెస్ మాదిరి సామాజిక వర్గాన్ని అవమానించింది కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రజలు మార్పు కోరారు.. ఇప్పుడు బాధపడుతున్నారు... పెద్దపల్లి జడ చైర్మన్ పుట్ట మధుకర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల వ్యవహార శైలి చూస్తే డిల్లీ నుంచి గల్లీ దాకా ఒకేలా ఉంది, పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఒకే కుటుంబానికి చెందిన వారికి 3 సీట్లు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ.. ఇదేనా మీ ఉదయపూర్ డిక్లరేషన్ అని పెద్దపల్లి జెడ్పిటి చైర్మన్ పుట్ట మధుకర్ ప్రశ్నించారు. డిసెంబర్ 9 రుణమాఫీ ఇస్తారు రుణమాఫీ రాలేదు కాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 4 నెలల పాలనలో వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి.. రైతులను చూస్తే గుండె తరుక్కుపోతుందని అన్నారు.. కొప్పుల ఈశ్వర్ ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సాదాసీదా ఉండే నాయకుడు.. ఓ మాజీ సింగరేణి బొగ్గు కార్మికుడు.. ఎంపీ గా గెలిస్తే ఈ ఏడు నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరుగుతుందని దీనిని ప్రజలు గుర్తించి కొప్పుల ఈశ్వర్ నువ్వు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# తశ్రీ రామనవమికి పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

**- పోలీసు అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన విధులు బాధ్యతగా నిర్వహించాలి**
**- భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ : రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.16/ అక్షరం న్యూస్:** శ్రీ రామనవమికి పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శ్రీరామనవమి బందోబస్తు ఏర్పాటులో భాగంగా మన జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి బందోబస్తు విధులకు హాజరయ్యే సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తమకు కేటాయించిన విధులను గురించి వారికి స్పష్టంగా వివరించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులకు జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేశారు. రామనవమికి హాజరైన పోలీసు అధికారులు, సిబ్బంది తమ కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల పట్ల ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ సమయస్ఫూర్తితో నడుచుకోవాలని తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణ విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పి పరతోష్ పంకజ్, ,ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మరియు పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.